VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia Canada UK USA New Zealand)
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
+91(40) 27628184, 27674037
victoria.ashoknagar@gmail.com
//www.victoriaoverseas.com
AAERI
QEAC No. E334

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 13, పేజీలు - 08

శనివారం, జూన్ 14, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## బ్లాక్ బాక్స్ దొరికింది

**- డేటాను విశ్లేషిస్తే ప్రమాద కారణాలు తెలిసే అవకాశం**



**అహ్మదాబాద్ (ప్రశ్న న్యూస్)** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా డ్రీమ్‌లైనర్ విమానం కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఇప్పుడా విమానం బ్లాక్ బాక్స్ లభ్యమైంది. దాంతో, ఈ విమాన ప్రమాదానికి గల కారణాలు ఏంటన్నది తెలిసే

2లో..

## కేటీఆర్‌కు నోటీసులు..
## తీవ్రంగా స్పందించిన కవిత

**- ఇది రాజకీయ కక్ష సాధింపేనని ఆరోపణ**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరోసారి నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆమె ఆరోపించారు. కేటీఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కవిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. "రాజకీయ కక్ష సాధింపులో

2లో..

## సీఆర్డీఏ అథారిటీ 49వ సమావేశం

**- రూ.1,052 కోట్లతో టెండర్లకు ఆమోదం**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ పరిధిలోని 1450 ఎకరాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.1052 కోట్లతో టెండర్ పిలవడానికి సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సీడ్ యాక్సెస్

2లో..

# విద్యాప్రమాణాలు పెంచడమే లక్ష్యం

- విద్యా వ్యవస్థ పై రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- విద్యా శాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష
- నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని ఆదేశం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలని... ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో ఐసీసీసీలో విద్యా శాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ క్రమంలో బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్చు చేయాలని సీఎం సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ

2లో..

## మోదీకి నెతన్యాహు
# ఫోన్ కాల్

**- ఇరాన్‌పై దాడి పరిస్థితులను వివరించిన ఇజ్రాయెల్ ప్రధాని**

- ఇరాన్‌పై దాడుల అనంతరం ప్రధాని మోదీతో మాట్లాడిన నెతన్యాహు
- 'ఆపరేషన్ రైజింగ్ లయన్' లక్ష్యాలను వివరించిన ఇజ్రాయెల్ ప్రధాని
- ఇరాన్ అణు కార్యక్రమం ముప్పు గురించి మోదీకి వెల్లడి



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఫోన్‌లో మాట్లాడారు. ఇరాన్‌కు చెందిన అణు, సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ భారీ దాడులు నిర్వహించిన అనంతరం ఈ సంభాషణ జరగడం ప్రాధాన్యతను

2లో..

## సోమవారం పొద్దున్నే రండి

**- కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు**

- ఈ నెల 16న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని ఆదేశం
- గత నెలలో అమెరికా పర్యటన కారణంగా విచారణకు హాజరుకాని కేటీఆర్
- రూ.55 కోట్ల నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు
- కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా అర్వింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డి
- జనవరి తర్వాత కేటీఆర్‌ను రెండోసారి ప్రశ్నించనున్న ఏసీబీ




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తూ, మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ కార్ రేసు నిర్వహణలో జరిగిన ఆర్థిక వ్యవహారాలపై విచారణలో భాగంగా, సోమవారం (జూన్ 16, 2025) ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ అంతర్జాతీయ ఈవెంట్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి కీలకమైన అవినీతి ఆరోపణల దర్యాప్తు అంశంగా మారింది. ఈ నోటీసుతో ఫార్ములా ఈ రేసు చుట్టూ అలుముకున్న వివాదాలు మరోసారి తెరపైకి వచ్చాయి, రాజకీయ వర్గాల్లో

2లో..

## కొమ్మినేని శ్రీనివాసరావుకు
## బిగ్ రిలీఫ్

**- సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు**



న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్) సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీం కోర్టులో ఊరట దక్కింది. కొమ్మినేనిని విడుదల చేయాలని సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆయన విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలు ట్రయల్ కోర్టు ఇస్తుందని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌ల ధర్మాసనం తెలిపింది. వాక్ స్వాతంత్రన్ని రక్షించాలని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని వ్యాఖ్యానించింది.

2లో..

## కూటమి ప్రభుత్వం సరికొత్త కార్యక్రమం
# 'తొలి అడుగు'

**- ఈ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే.?**



అమరావతి (ప్రశ్న న్యూస్) 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ ఈ నెల 23 నుంచి నెల రోజుల పాటు కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలు వివరించాలి. ఈ కార్యక్రమంలో లీడర్ నుంచి కేడర్ వరకూ ప్రతి ఒక్కరూ విజయయాత్రలో పాల్గొనాలి. ప్రచారం చేసే విషయంలో పోటీ పడాలి.'అని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. 'మొదటి ఏడాది ఏం చేశామో చెప్పడంతో పాటు దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. మనం ఏడాదిలో సాధించిన విజయాలు తట్టుకోలేకనే ప్రత్యర్థులు మహిళలను అవమానించడంతో పాటు దాడులకు దిగుతున్నారు'అని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

### ప్రజలతో నిత్యం కలుపుగోలు తనంతో మెలగాలి

'మహానాడు విజయవంతమైందని సేద తీరొద్దు. పార్టీ సంస్థాగత కమిటీలు పూర్తి చేయాలి. పార్టీ కోసం కష్టపడేవారికి అవకాశం కల్పించాలి. అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుని కమిటీల్లో స్థానం కల్పించాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. 'కుటుంబ సాధికార సారధిలో ఉంటేనే ఎవరికైనా పదవులు వస్తాయి. కార్యకర్తలు ఎప్పుడూ డైనమిక్‌గా ఉండాలి. జూలై నుంచి

2లో..

## సర్పంచ్ ఎన్నికలపై
# క్లారిటీ

- స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు
- జూలైలో సర్పంచ్ ఎన్నికలు ఉంటాయన్న మంత్రి సీతక్క వెల్లడి
- త్వరలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం

2లో..




## తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంపు

**- 2023 జనవరి 1 నుంచి వర్తింపు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఊరట కల్పించింది. జనవరి 1, 2023 తేదీ నుంచి రావాల్సిన కరువు భత్యం (డీఏ) విడుదలకు సంబంధించి ప్రభుత్వం తాజాగా జీవో (ప్రభుత్వ ఉత్తర్వులు) జారీ చేసింది. ఈ జీవోలో, డీఏను 3.64 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో వేలాది మంది ఉద్యోగులకు ఆర్థికంగా కొంత ఉపశమనం లభించనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం పట్ల తమ నిబద్ధతను చాటుకుంటుందని ఈ చర్య స్పష్టం చేస్తుంది. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న జనవరి 2023 డీఏ విడుదలకు సంబంధించిన జీవోను ప్రభుత్వం అధికారికంగా జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం.. ఉద్యోగుల మూల వేతనంపై 3.64 శాతం అదనపు కరువు భత్యం(డీఏ) లెక్కించబడుతుంది.

2లో..

## లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధమా.?

2లో..



## 'తల్లికి వందనం'పై మీ రూల్సే పాటిస్తున్నాం

**- మమ్మల్ని ప్రశ్నించే హక్కు మీకెక్కడిది.?**



అమరావతి (ప్రశ్న న్యూస్) తల్లికి వందనం పథకానికి సంబంధించి గత ప్రభుత్వం ఏ నిబంధనలైతే అమలు చేసిందో, అవే నిబంధనలను తాము కూడా పాటిస్తున్నామని, కాబట్టి ఈ పథకంపై తమను ప్రశ్నించే నైతిక హక్కు వైసీపీ వాళ్లకు లేదని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. 'బాబు సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తల్లికి వందనం' పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లను జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. శుక్రవారం ఉండవల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లోకేశ్ ఈ వివరాలను ప్రకటించారు.

2లో..

## ఏకైక మృత్యుంజయుడు రమేశ్‌ను
# పరామర్శించిన ప్రధాని

**- అహ్మదాబాద్ విమాన ప్రమాదస్థలిని పరిశీలించిన మోదీ**



**అహ్మదాబాద్ (ప్రశ్న న్యూస్)** అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాద ఘటన యావత్ దేశాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. నిన్న జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. కేవలం ఒక వ్యక్తి మాత్రమే మృత్యుంజయుడిగా నిలిచారు.

2లో..

# బ్లాక్ బాక్స్ దొరికింది

అవకాశం ఉంది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఈ విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాల్లోనే కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 241 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. అయితే, అద్భుతరీతిలో ఒక ప్రయాణికుడు మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాద స్థలం నుంచి విమానానికి సంబంధించిన బ్లాక్ బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఇద్దరు పోలీసు అధికారులు రాయిటర్స్ వార్తా సంస్థకు తెలిపారు. ప్రమాదానికి ముందు పైలట్లు "మేడే" కాల్ చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఆ తర్వాత నిమిషాల వ్యవధిలోనే విమానం కూలిపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అసలు ప్రమాదానికి గల కారణాలు ఏమిటనే దానిపై తీవ్ర చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఘటనా స్థలంలో లభ్యమైన బ్లాక్ బాక్స్ ద్వారా ప్రమాదానికి ముందు విమానంలో ఏం జరిగిందనే విషయాలు, పైలట్ల చివరి మాటలు, సాంకేతిక లోపాలు వంటి కీలక సమాచారం తెలిసే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. బ్లాక్ బాక్స్ డేటా విశ్లేషణ తర్వాతే ప్రమాదానికి కచ్చితమైన కారణాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

# కేటీఆర్‌కు నోటీసులు.. తీవ్రంగా స్పందించిన కవిత

భాగంగా మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను" అని ఆమె పేర్కొన్నారు. "మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడుతూనే ఉంటాం" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆమె వ్యాఖ్యానించారు.మరోవైపు, ప్రజా గాయకుడు గద్దర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించిందని కవిత తీవ్రంగా విమర్శించారు. ప్రతి సందర్భంలోనూ గద్దర్ పేరును ప్రస్తావించే కాంగ్రెస్ ప్రభుత్వం, ఆయన పేరు మీద ఇస్తున్న సినిమా అవార్డుల ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటోను ముద్రించకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రజా గాయకుడు గద్దర్ గారిని కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రతి సందర్భంలో గద్దర్ పేరును జపం చేసే కాంగ్రెస్ ప్రభుత్వం, వారి పేరు మీద ఇస్తున్నటువంటి సినీ అవార్డుల ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటో లేకపోవడం బాధాకరం" అని కవిత పేర్కొన్నారు. కనీసం అవార్డుల పంపిణీ కార్యక్రమంలోనైనా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, ఆయనను గౌరవించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని కవిత ఆరోపించారు. ఈ రెండు అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.

# సీఆర్డీఏ అథారిటీ 49వ సమావేశం

రోడ్ను నేషనల్ హైవే - 16కు కలిపేందుకు టెండర్లు పిలవాలని నిర్ణయించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లి నివాసంలో సీఆర్డీఏ అథారిటీ 49వ సమావేశం జరిగింది. గ్రీన్ అండ్ బ్లూ సిటీ నిర్మాణంపై నిపుణులతో మాట్లాడామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో రివర్ బండ్, సాలిడ్ వేస్ట్ ప్లాంట్‌లు ఎలా ఉన్నాయనేది అధ్యయనం చేశామని అన్నారు. యూపీ అధికారులు ఏపీకి వచ్చి సాలిడ్ వేస్ట్ ప్లాంట్లపై అధ్యయనం చేయనున్నారని మంత్రి నారాయణ తెలిపారు.

# మోదీకి నెతన్యాహు ఫోన్ కాల్

సంతరించుకుంది. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో చేపట్టిన ఈ సైనిక చర్య లక్ష్యాలను, ఇరాన్ అణు కార్యక్రమం నుంచి పొంచి ఉన్న ముప్పును ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నెతన్యాహు వివరించారు. నెతన్యాహు తనకు ఫోన్ చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఘర్షణ వాతావరణం 'ఆపరేషన్ రైజింగ్ లయన్'తో మరింత తీవ్రరూపం దాల్చింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇజ్రాయెల్ సైన్యం ఇరాన్‌లోని కీలక అణు, సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) చీఫ్ హుస్సేన్ సలామీతో సహా పలువురు సీనియర్ కమాండర్లు మరణించినట్లు సమాచారం. నాటాంజ్ అణు ఇంధన శుద్ధి కర్మాగారంతో పాటు పలు అణు సంబంధిత కేంద్రాలు ధ్వంసమయ్యాయని తెలుస్తోంది.

ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఇరాన్ సుమారు 100 డ్రోన్లను ఇజ్రాయెల్ భూభాగం వైపు ప్రయోగించింది. అయితే వీటిలో చాలా వరకు డ్రోన్లను తమ రక్షణ దళాలు అడ్డుకుని కూల్చివేశాయని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ప్రకటించింది. ఈ పరిణామాలు అంతర్జాతీయ సమాజంలో తీవ్ర ఆందోళనకు దారితీశాయి.దాడులు ప్రారంభమైనప్పటి నుంచి నెతన్యాహు పలువురు ప్రపంచ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఇప్పటికే జర్మన్ ఛాన్సలర్, ఫ్రెంచ్ అధ్యక్షుడితో ఆయన మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌లతో కూడా త్వరలో మాట్లాడనున్నారు. "ఇరాన్ నుంచి ఎదురవుతున్న వినాశకర ముప్పు నేపథ్యంలో ఇజ్రాయెల్ రక్షణ అవసరాలను ఈ నాయకులు అర్థం చేసుకున్నారు" అని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. రాబోయే రోజుల్లో వారితో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తామని నెతన్యాహు తెలిపినట్లు ఆ ప్రకటన వివరించింది.ఈ ఘర్షణల దౌత్యపరమైన పరిణామాలు వేగంగా చోటుచేసుకుంటున్నాయి. ఇజ్రాయెల్ చర్యలకు అమెరికా మద్దతు ఇస్తోందని ఆరోపిస్తూ ఇరాన్ అధికారికంగా అమెరికాతో అణు చర్చల నుంచి వైదొలగింది. మరోవైపు ఐక్యరాజ్యసమితి, చైనా, యూరోపియన్ యూనియన్ వంటి ప్రపంచ శక్తులు ఇరుపక్షాలు సంయమనం పాటించాలని పిలుపునిచ్చాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ దాడుల్లో వాషింగ్టన్ ప్రత్యక్ష ప్రమేయం లేదని చెబుతూనే ఇజ్రాయెల్ చర్యను ప్రశంసించారు. అణు ఒప్పందం కుదుర్చుకోకపోతే తదుపరి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన టెహరాన్‌ను హెచ్చరించారు.

# విద్యాప్రమాణాలు పెంచడమే లక్ష్యం

పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని, డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధమా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఫార్ములా-ఈ కేసులో తనకు ఏసీబీ నుంచి నోటీసులు అందాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దమ్ముంటే ఇద్దరం కలిసి లై డిటెక్టర్ పరీక్షకు హాజరవుదామని సవాల్ విసిరారు. ప్రభుత్వం నడపడం చేతకాక, ప్రజల దృష్టిని మరల్చేందుకు కాంగ్రెస్ పార్టీ సర్కస్‌లు చేస్తోందని ఆయన ఆరోపించారు. ఫార్ములా-ఈ కేసులో భాగంగా సోమవారం ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తనను ఆదేశించిందని కేటీఆర్ తెలిపారు. ఈ కేసులో రూ. 44 కోట్లు బ్యాంకు నుంచి బ్యాంకుకు బదిలీ అయ్యాయని, ఆ మొత్తం ఫార్ములా-ఈ సంస్థ ఖాతాలోనే భద్రంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా తాను సోమవారం ఏసీబీ అధికారుల ముందు హాజరై, దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని కేటీఆర్ పేర్కొన్నారు.ం

ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "పదేళ్ల క్రితం నల్ల సంచి నిండా డబ్బులతో దొరికిపోయిన వ్యక్తి ఎవరో ఎవరైనా గుర్తు చేయగలరా?" అంటూ పరోక్షంగా ఓటుకు నోటు కేసును ప్రస్తావించారు. "మిస్టర్ రేవంత్ రెడ్డి, మనమిద్దరం ఏసీబీ దర్యాప్తును ఎదుర్కొంటున్నాం కదా. అలాంటప్పుడు ఒక న్యాయమూర్తి సమక్షంలో ఇద్దరం లై డిటెక్టర్ పరీక్ష తీసుకుందాం. దానిని టీవీలో ప్రత్యక్ష ప్రసారం చేద్దాం. తెలంగాణ ప్రజలే ఎవరు దోషో నిర్ణయిస్తారు.

నాతో పాటు ఈ పరీక్షకు వచ్చే ధైర్యం మీకుందా?" అని కేటీఆర్ సవాల్ విసిరారు. రాష్ట్రం దివాలా తీసిందని ప్రతిరోజూ చెబుతున్న మీరు, పదేపదే విచారణలు, ప్రచారాలతో ప్రజాధనాన్ని ఎందుకు వృథా చేస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "ప్రభుత్వం నడపడం చేతకాకపోతే, ప్రజలను సర్కస్‌లు, ఇతర పరధ్యానాలతో బిజీగా ఉంచుతారు! కాంగ్రెస్, వారి ముఖ్యమంత్రి చేసే విన్యాసాలు మమ్మల్ని నిరోధించలేవు" అని కేటీఆర్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఫార్ములా-ఈ లాంటి అంతర్జాతీయ ఈవెంట్ ద్వారా హైదరాబాద్ కీర్తిని పెంచే ప్రయత్నం చేస్తే, దానిపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నిధులన్నీ పక్కాగా ఖాతాలోనే ఉన్నప్పుడు, ఈ విచారణల పేరిట రాద్ధాంతం ఎందుకని ఆయన నిలదీశారు.

# సోమవారం పొద్దున్నే రండి

తీవ్ర చర్చకు దారితీశాయి.ఫార్ములా ఈ రేసు అనేది పూర్తిగా ఎలక్ట్రిక్ కార్లతో నిర్వహించే ఒక అంతర్జాతీయ మోటార్‌స్పోర్ట్ ఈవెంట్. హైదరాబాద్‌లో ఈ రేసు నిర్వహించడం ద్వారా నగరం అంతర్జాతీయ పటంలో ఒక ప్రముఖ కేంద్రంగా గుర్తింపు పొందుతుందని, పర్యాటకాభివృద్ధి జరుగుతుందని గత ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేసింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత హైదరాబాద్‌లో నిర్వహించిన అతిపెద్ద అంతర్జాతీయ ఈవెంట్లలో ఇది ఒకటి. 2023 ఫిబ్రవరిలో హుస్సేన్‌సాగర్ తీరాన ఉన్న లుంబిని పార్క్ చుట్టూ తాత్కాలిక ట్రాక్‌ను ఏర్పాటు చేసి ఈ రేసును అట్టహాసంగా నిర్వహించారు. అయితే ఈ రేసు నిర్వహణపై ప్రారంభం నుంచీ అనేక ఆర్థిక అవకతవకల ఆరోపణలు వెల్లువెత్తాయి. భారీ ఎత్తున నిధులు ఖర్చు చేయడం, నిధుల కేటాయింపులో పారదర్శకత లేకపోవడం, రేసు నిర్వహణకు సంబంధించిన టెండర్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయని పలు రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాలు విమర్శించాయి. ముఖ్యంగా రేసు ట్రాక్ నిర్మాణానికి, నిర్వహణకు భారీగా ఖర్చు చేసినట్లు, ప్రైవేటు సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలలో అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. హుస్సేన్‌సాగర్ పర్యావరణానికి, పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ రేసు వల్ల కలిగిన అసౌకర్యంపై కూడా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి ఆరోపణలపై లోతైన దర్యాప్తునకు ఆదేశించింది. ఇందులో భాగంగానే, ఫార్ములా ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ విచారణ చేపట్టింది. అప్పటి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా, ఈ రేసు నిర్వహణలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారు. ఈవెంట్ నిర్వహణకు సంబంధించిన అనుమతులు, నిధుల విడుదల, ప్రైవేటు సంస్థలతో ఒప్పందాలు వంటి అంశాలపై ఆయనకు పూర్తి అవగాహన ఉందని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. ఈ కేసులో ఏ1గా ఉన్న కేటీఆర్, ఏ2గా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా ఉన్న హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ గతంలోనే విడివిడిగా విచారించింది. అప్పుడే వారికి మరోసారి విచారణకు హాజరు కావాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. అయితే మూడు నెలలకు పైగా గడుస్తున్నా, ఎలాంటి తదుపరి విచారణ జరగలేదు. ముగ్గురినీ ఒకేసారి విచారిస్తారని ప్రచారం జరిగినా, ఈ అంశంపై అసలు స్పష్టతే లేకుండాపోయింది.ఈ క్రమంలోనే నెలలు గడుస్తున్నా, విచారణలో మాత్రం పురోగతి కనిపించడం లేదంటూ ఇటీవల పలు మీడియా పత్రికల్లో వార్తలు ప్రచురితమయ్యాయి. దీంతో ఏసీబీ అధికారులు అప్రమత్తమై, దర్యాప్తును వేగవంతం చేసే దిశగా కేటీఆర్‌కు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ రెండవ నోటీసు తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీలో మరింత అలజడిని సృష్టించింది. ఈ విచారణ ఫలితాలు రాష్ట్ర రాజకీయ సమీకరణాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని అంచనా వేస్తున్నారు. కేటీఆర్ ఈ నోటీసులపై ఎలా స్పందిస్తారు.? సోమవారం విచారణకు హాజరవుతారా అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# కొమ్మినేని శ్రీనివాసరావుకు బిగ్ రిలీఫ్

డిబేట్‌లో కొమ్మినేని నవ్వినంత మాత్రాన అరెస్టు చేస్తారా అని ప్రశ్నించింది అలాగైతే కేసుల విచారణ సందర్భంగా తాము కూడా నవ్వుతుంటామని విశ్లేషకుడి వ్యాఖ్యలతో కొమ్మినేని శ్రీనివాసరావుకు సంబంధం లేదని అభిప్రాయపడింది. డిబేట్లను గౌరవప్రదంగా నిర్వహించాలని భవిష్యత్‌లో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించింది.కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు అక్రమమని దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్టు చేశారని మూడేళ్లలోపు శిక్షపడే నేరాలకు పోలీసులు ముందుగా 41 కింద నోటీసు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పులు చెబుతున్నాయని కొమ్మినేని తరఫు లాయర్ కోర్టుకు విన్నవించారు. నోటీసు ఇవ్వకుండానే అక్రమంగా అరెస్టు చేశారని. సుప్రీంకోర్టు తీర్పును పోలీసులు పాటించలేదన్నారు. డిబేట్‌లో గెస్ట్ (విశ్లేషకులు) చేసిన వ్యాఖ్యలకు యాంకర్ ఎలా బాధ్యత వహిస్తారని అలాంటి అభ్యంతరకర వ్యాఖ్యలు చేయొద్దని గెస్ట్‌ను కొమ్మినేని నియంత్రించారని ఆయన ఆ వ్యాఖ్యల్ని సమర్థించలేదన్నారు. శ్రీనివాసరావును తెలంగాణలో అరెస్టు చేసి 331 కిలోమీటర్ల దూరంలో ఆంధ్రప్రదేశ్‌లో రిమాండ్ చేశారన్నారు.కొమ్మినేనిని ట్రాన్సిట్ రిమాండ్ తీసుకోలేదని ఆయన సీనియర్ జర్నలిస్టు, ఎలాంటి నేర చరిత్ర లేదని లాయర్ కోర్టుకు తెలిపారు. శ్రీనివాసరావు 70 ఏళ్లకు పైబడిన సీనియర్ సిటిజన్ దర్యాప్తును తప్పించుకునే ప్రయత్నం చేయలేదన్నారు. స్థానిక కోర్టులో కొమ్మినేని తరఫున లాయర్‌ను అనుమతించలేదని సహజ న్యాయ సూత్రాలకు ఇది విరుద్ధమన్నారు. ప్రాథమిక హక్కు ఆర్టికల్ 19, 21 ,22(1)ను ఉల్లంఘించారని ప్రజాస్వామ్య నాలుగో స్తంభమైన మీడియా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వాక్ స్వాతంత్ర్యానికి భంగం కలిగిస్తున్నారని అక్రమ అరెస్టుతో ఆయన జీవించే హక్కుకు భంగం కలిగిందన్నారు. ఈ వాదనల్ని పరిగణలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ధర్మాసనం కొమ్మినేని విడుదలకు అనుమతించింది.అమరావతి మహిళల్ని కించపరిచేలా ఓ న్యూస్ ఛానల్ డిబేట్‌లో వ్యాఖ్యలు చేశారంటూ గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసులు సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుతో పాటుగా విశ్లేషకుడు కృష్ణంరాజులపై కేసు నమోదైంది. ఈ క్రమంలో ఈ నెల 9న సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును ఏపీ పోలీసులు హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు అక్కడి నుంచి గుంటూరుకు తరలించి వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపర్చగా కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. అయితే కొమ్మినేని తరపున సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు కాగా ఆయన్ను ధర్మాసనం విడుదల చేయాలని ఆదేశించింది.

# తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంపు

ఈ పెంపుదల ఉద్యోగుల నెలవారీ ఆదాయాన్ని గణనీయంగా పెంచుతుంది. తద్వారా వారికి పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా ఆర్థిక సహాయం లభిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులు తమ జీతాల సవరణ, కరువు భత్యాల సకాలంలో విడుదల చేయాలని నిరంతరం కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ జీవో వారిలో కొంత సానుకూలతను నింపి, దీర్ఘకాలిక డిమాండ్లలో ఒకదానికి పరిష్కారం చూపినట్లైంది.ఇటీవల జరిగిన తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగుల పెండింగ్ డీఏల గురించి విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా ఉన్నారని, వీలైనంత త్వరగా రెండు డీఏలను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగానే ఒక డీఏని విడుదల చేస్తూ జీవో జారీ చేశారు. డబ్బుల కొరత ఉన్నా ఉద్యోగుల సంక్షేమానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆర్థికశాఖ వర్గాలు వెల్లడించాయి. ఉద్యోగులకు ప్రకటించిన ఒక డీఏ చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి నెలా సుమారు రూ.200 కోట్ల అదనపు భారం, ఏడాదికి దాదాపు రూ.2,400 కోట్ల అదనపు వ్యయం ఖజానాపై పడనుందని ఆర్థికశాఖ వర్గాలు లెక్కలు తీశాయి. మరోవైపు పెద్ద ఎత్తున అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు నిధుల కొరత రాకుండా చూస్తూనే, ఉద్యోగుల సంక్షేమానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా, ఇప్పటినుంచి ప్రతినెలా రూ.700 కోట్లను రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ (పింఛన్ల) కోసం ఖర్చు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇది ప్రభుత్వం ఆర్థిక నిర్వహణలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుందని సూచిస్తుంది.

## పెండింగ్‌లో ఉన్న డీఏలు..

జనవరి 2023 డీఏ విడుదలైనప్పటికీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇంకా పలు కరువు భత్యాలు పెండింగ్‌లోనే ఉన్నాయి. ప్రస్తుతానికి జూలై 2023, జనవరి 2024, జూలై 2024 నాటి నుంచి రావాల్సిన డీఏలు ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అంటే ఈ జీవో విడుదలతో ఒక డీఏ క్లియర్ అయినప్పటికీ మరో మూడు డీఏలు ఇంకా బకాయిలుగా ఉన్నాయి. అయితే మరో ఆరు నెలల్లో జులై, 2023 నాటి డీఏకు సంబంధించి జీవో కూడా విడుదల చేస్తామని ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వం దశలవారీగా పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేస్తుందని ఉద్యోగ సంఘాలు ఆశిస్తున్నాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడగానే మిగిలిన డీఏలను కూడా విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ డీఏల విడుదల కేవలం ఉద్యోగుల వేతనాల పెంపు మాత్రమే కాదు ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. ఉద్యోగుల కొనుగోలు శక్తి పెరిగి, మార్కెట్‌లో వినియోగం పెరుగుతుందని అంచనా. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులోనూ వారికి మేలు చేసే నిర్ణయాలను తీసుకుంటుందని ఆశిద్దాం. ఈ నిర్ణయం ద్వారా ఉద్యోగులలో నైతిక స్థైర్యం పెంపొంది, వారి పనితీరు మెరుగుపడుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది.

# ఏకైక మృత్యుంజయుడు రమేశ్‌ను పరామర్శించిన ప్రధాని

ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అహ్మదాబాద్‌లో పర్యటించి, ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీ, నేరుగా మేఘానీనగర్‌లోని ప్రమాద స్థలానికి వెళ్లారు. ఆయన వెంట గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఉన్నారు. ప్రమాదం జరిగిన తీరును, సహాయక చర్యల పురోగతిని అధికారులు ప్రధానికి వివరించారు. అనంతరం, ఈ దుర్ఘటనలో అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడిన ఏకైక వ్యక్తి, భారత సంతతికి చెందిన బ్రిటిష్ జాతీయుడు విశ్వాశ్ కుమార్ రమేశ్‌ను ఆసుపత్రిలో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

ఈ ప్రమాదం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎక్స్ వేదికగా నిన్న మోదీ పేర్కొన్నారు. "ఈ విషాదం మాటలకు అందనిది. ఈ దుఃఖ సమయంలో, బాధితులందరి గురించి నా ఆలోచనలు ఉన్నాయి. బాధితులకు సహాయం చేయడానికి మంత్రులు, అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాను" అని ఆయన తెలిపారు.

# కూటమి ప్రభుత్వం సరికొత్త కార్యక్రమం 'తొలి అడుగు'

కార్యకర్తలు, నేతలకు నాయకత్వ శిక్షణా శిబిరాలు నిర్వహిస్తాం. కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దుతాం. అధికారంలో లేనప్పుడు కార్యకర్తలు చాలా కష్టపడ్డారు. ఎమ్మెల్యేలు కూడా ప్రతి రోజూ పార్టీ కార్యక్రమాలకు కొంత సమయం కేటాయించాలి. ప్రజలతో నిత్యం కలుపుగోలు తనంతో మెలగాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.'రాష్ట్రంలో పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నాం. విశాఖపట్నంలో ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని 5 లక్షల మందితో నిర్వహిస్తున్నాం. అదే రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 2.21 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు'అని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. 'మూడు రోజులు పాల్గొంటే సర్టిఫికేట్ ఇస్తాం. యోగా జీవితంలో భాగం కావాలి. హెల్తీ, వెల్దీ, హ్యాపీ సమాజంగా మారడానికే దీనికి శ్రీకారం చుట్టాం. ఇది మనందరి కార్యక్రమం. ఏపీని ప్రపంచ పటంలో పెట్టేందుకు చేపట్టిన ఉద్యమం. రేపు లక్ష చోట్ల యోగా డే సన్నద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే యోగా లాంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాం'అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.'ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకం అమలు చేశాం. చెప్పిన మాట ప్రకారం ఎంతమంది ఉన్నా పథకం వర్తింపజేస్తామని చెప్పి ఇచ్చాం'అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 'నిన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులతో నిర్వహించాల్సిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని అహ్మదాబాద్‌లో విమానం కూలడంతో రద్దు చేశాం. కార్యకర్తలు, నాయకులు ఎన్నికల ముందు సూపర్-6, మేనిఫెస్టో, బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ గురించి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వాటిని కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపిస్తోంది'అని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 'ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ముఖ్య పథకాలన్నీ ఏడాదిలోపే అమలు చేస్తున్నాం. విచ్చలవిడి అప్పులతో గత పాలకులు రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10 వేల కోట్లు తల్లికి వందనం పథకాలు విడుదల చేశాం. తల్లుల అకౌంట్లో రూ.13 వేలు, పాఠశాలల అభివృద్ధికి రూ.2 వేలు కేటాయిస్తున్నాం. పాఠశాలలు తెరిచేలోపే పథకం అమలు చేస్తామని చెప్పి చేశాం. ఒక బిడ్డ ఉన్న తల్లులు 18,55,760 మంది, ఇద్దరు బిడ్డలు ఉన్న తల్లులు 14,55,322 మంది, ముగ్గురు బిడ్డలు ఉన్న తల్లులు 2,10,684 మంది, నలుగురు బిడ్డలు ఉన్న తల్లుల 20,053 మంది ఉన్నారు'అని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు.'వైసీపీ ప్రభుత్వం 42 లక్షల మందికే ఈ పథకాన్ని అమలు చేసింది. ఆ ప్రభుత్వం కంటే మన ప్రభుత్వం 25 లక్షల మందికి అదనంగా ఇస్తోంది. వారు చేసిన ఖర్చు రూ.5,540 కోట్లు అయితే మన ప్రభుత్వం చేసే ఖర్చు రూ.8,747 కోట్లు'అని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 'వాళ్ల కంటే ఏడాదికి రూ.3,205 కోట్లు అదనంగా ఖర్చు చేస్తున్నాం. తల్లికి వందనం పథకం నిధుల విడుదలపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని వేల కోట్లు ఒక పథకానికి ఒకేసారి విడుదల చేయడం ఒక చరిత్ర. నలుగురు పిల్లలు ఉంటే రూ.13 వేల చొప్పున రూ.52 వేలు వారి అకౌంట్లోకి వెళ్తున్నాయి'అని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అయినా బుద్ధి, జ్ఞానం లేకుండా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. నిబంధనలు కూడా మార్చకుండా మెరుగ్గా ఇస్తున్నాం. ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను కూటమి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మనం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి'అని దిశానిర్దేశం చేశారు.'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఏడాదికి రూ.34 వేల కోట్లు ఇస్తున్నాం. అన్నాక్యాంటీన్ల ద్వారా 4 కోట్ల భోజనాలు సరఫరా చేశాం. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ కింద ఈనెల 20వ తేదీన పథకాన్ని ప్రారంభిస్తున్నాం.'అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# సర్పంచ్ ఎన్నికలపై క్లారిటీ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ వర్గాల్లో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేని ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఎన్నికలకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలోనే స్థానిక సంస్థల ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహబూబాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామని ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుందని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని అందుకోసం పార్టీలో కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు ఆమె సూచించారు.

## ఎన్నికల సంకేతాలు.. మంత్రుల సన్నద్ధత..

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయా జిల్లాల నేతలకు పరోక్షంగా సూచించినట్లు తెలుస్తోంది. జూలైలో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు, అందుకు సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించినట్లు ప్రచారం జరుగుతోంది. అందుకు అనుగుణంగానే గత వారం నుంచి రాష్ట్ర మంత్రులు సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు వంటి కీలక మంత్రులు పాల్గొంటున్న సమావేశాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్లుగానే, లోకల్ బాడీ ఎన్నికల్లోనూ గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. మంత్రుల నోట ఎన్నికల ప్రస్తావన పెరుగుతుండటంతో, ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ వెలువడనుందనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వం తన కసరత్తును వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారులకు ఇప్పటికే ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొంటోంది. కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ, ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షిస్తోంది. పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల సిబ్బంది కొరత లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటోంది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కూడా ఎన్నికల సంఘం అధికారులను ఆదేశిస్తోంది.గ్రామ పంచాయతీ ఎన్నికలు గ్రామీణ స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయి. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు తమకు నచ్చిన నాయకులను ఎన్నుకొని, గ్రామ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తారు. అయితే ఈ ఎన్నికల నిర్వహణలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర చాలా కీలకం. ఇటీవల పంచాయతీ కార్యదర్శులు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం సామూహిక సెలవులకు పిలుపునిచ్చిన నేపథ్యంలో, వారి నిరసన ఎన్నికల ప్రక్రియపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఈ సవాళ్లను అధిగమించి సజావుగా ఎన్నికలు నిర్వహించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ పట్టును నిర్దేశిస్తాయి.

# 'తల్లికి వందనం'పై మీ రూల్సే పాటిస్తున్నాం

గత విద్యాశాఖ మంత్రికి కనీస పరిజ్ఞానం కూడా లేదని, యూడైస్ డేటాలో ప్రీప్రైమరీ, ఎల్‌కేజీ, యూకేజీ పిల్లల వివరాలు కూడా కలిపి తప్పుడు లెక్కలు చూపారని లోకేష్ ఆరోపించారు. "తల్లికి వందనం పథకానికి గత ప్రభుత్వం విధించిన అవే నిబంధనలను, అవే అర్హతలను తాము పాటిస్తున్నప్పుడు, తమను ప్రశ్నించే అర్హత, హక్కు వారికి ఎక్కడిది?" అని లోకేశ్ నిలదీశారు. గత ప్రభుత్వ విధానాలనే అనుసరిస్తున్నందున, ఈ పథకం అమలుపై విమర్శలు చేసే ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని ప్రతిపక్షానికి హితవు పలికారు.తల్లికి వందనం పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. ఒకటో తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పాఠశాలలు, కళాశాలల్లో చేరిన తర్వాత కూడా వారి తల్లుల ఖాతాల్లోకి నిధులు జమచేస్తామని తెలిపారు. తల్లి లేని పిల్లలకు తండ్రి లేదా సంరక్షకుల ఖాతాల్లో, అనాథాశ్రమాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ల ద్వారా నిధులు చేరతాయని స్పష్టం చేశారు. నిధుల జమలో ఏవైనా సమస్యలుంటే జూన్ 26 వరకు 'మనమిత్ర' వాట్సాప్ ద్వారా లేదా గ్రామ, వార్డు సచివాలయాల్లో సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. కొన్ని ఖాతాలు యాక్టివ్‌గా లేకపోవడం వల్ల నిధులు వెనక్కి వచ్చాయని, వారికి ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందించి, ఖాతాలను యాక్టివేట్ చేయించుకున్న వెంటనే నిధులు జమచేస్తామని వివరించారు.ఈ పథకం ద్వారా సుమారు 30 లక్షల మంది బీసీ, 12 లక్షల మంది ఎస్సీ, 4.26 లక్షల మంది ఎస్టీ విద్యార్థుల తల్లులతో పాటు ఇతర వర్గాలకు కూడా ప్రయోజనం కలుగుతుందని లోకేష్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం 'అమ్మఒడి' కింద 42 లక్షల మంది విద్యార్థులకు ఏటా రూ.5,540 కోట్లు కేటాయిస్తే, తమ కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మందికి రూ.8,745 కోట్లు అందించిందని పోల్చి చూపారు. దీనివల్ల ఏటా రూ.3,205 కోట్లు, ఐదేళ్లలో మొత్తం రూ.16,000 కోట్లు అదనంగా తల్లుల ఖాతాల్లోకి జమ అవుతాయని ఆయన సగర్వంగా ప్రకటించారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని లోకేష్ పేర్కొన్నారు. పాఠశాలలు తెరిచిన తొలిరోజే 80% విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్కూల్ కిట్‌లు (పుస్తకాలు, యూనిఫాం, బ్యాగ్, షూస్, సాక్స్) అందజేశామని, మిగిలిన వారికి ఈ నెల 20వ తేదీలోగా పంపిణీ పూర్తి చేస్తామన్నారు. గతంలో నిలిపేసిన ఇంటర్ విద్యార్థులకు కూడా ఈ ఏడాది ఏప్రిల్‌లోనే కిట్లు పంపిణీ చేశామని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం పంపిణీని ఇప్పటికే ప్రారంభించామని, రాష్ట్రవ్యాప్తంగా 9,600 పాఠశాలల్లో 'వన్ క్లాస్-వన్ టీచర్' విధానం అమలు చేస్తున్నామని, ఇది గతంలో కేవలం 1,200 పాఠశాలలకే పరిమితమై ఉండేదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, గ్యారెంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) ద్వారా విద్యా ప్రమాణాలు గణనీయంగా పెంచుతామని చెప్పారు.ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ కొంత ఆలస్యమైందని, అయితే సోమవారం (జూన్ 16) నాటికి ఇది పూర్తవుతుందని లోకేశ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఏడాది తిరిగేలోగా 'ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' అంటే ఏమిటో చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

### “” సంతలో సరస్వతి””

అక్షరాభ్యాసానికి లక్షల్లో ఆరగించి
అరకొరగా సదువు చెప్పి
“నిరుద్యోగ”పత్రాలను అప్పచెప్పి
గురు బ్రాహ్మ గురు విష్ణని
గప్పాలు కొట్టి మరి
ఆ బ్రాహ్మ జీత భత్యాలను దోపిడీల
రాత రాసే
దొంగ యాజమాన్యాలు
శాస్త్రీయత కరువైన పుక్కిటి పురాణాల్ని
చేర్చి
చెద పట్టిన చరిత్రను అనువుగా
సవరించి
నూతన విద్య అంటూ
అజ్ఞాన నూతిలోకి విద్యార్థిని
నెట్టేసి
పైత్యమెక్కి ప్రవర్తించే పలు రాజకీయ
పార్టీలు
ప్రభుత్వాల బడులంటే
పురుగన్నాల మడులేనని
మరుగుదొడ్డి వృదలేనని
పేద బిడ్డ పరిగెడుతూ
నీకెంతో దూరమయ్యే
తల్లీ సరస్వతీ దేవి
నీకు గుడిలోన దండమెట్టి
విద్యా వీధిలోన బేరమెట్టే
నా దేశం.?

నేపా సంతోష్ అచ్యుత్ కుమార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్, కాళోజి ప్రతిభ
పురస్కార గ్రహీత.



# రక్తదానం ఆరోగ్యానికి ప్రయోజనకరం

అన్ని దానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టు మిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది రక్తం. ఎ, ఒ, బి, బ్లడ్ గ్రూపులను కనుగొన్న కార్ల్ లేండ్ స్టీనర్ జ్ఞాపకార్థం ఆయన పుట్టిన రోజైన జూన్ 14న “ప్రపంచ రక్త దాతల దినోత్సవము”ను ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో జరుపు కుంటారు. రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపేందుకు, సురక్షితమైన రక్తం యొక్క ఆవశ్యకతను తెలియ జేసేందుకు, రక్తదాతల నుంచి సేకరించిన రక్తాన్ని భద్రపరచే విధానాలను మెరుగు పరచు కునేందుకు 2005లో ఈ కార్యక్రమం ప్రారంభ మయింది. ఈ సందర్భంగా రక్తం అంటే ఏమిటి.. రక్తదానం ఎలా చేయాలి.. ఎవరు రక్తదానానికి అర్హులు.. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలేమిటి అనే విషయాలను తెలుసుకుందాం..రక్త దానం చేయాలంటే చాలామంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమ ఆరోగ్యానికి ప్రమాదమని భయపడు తుంటారు. అయితే దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన రావాలి. ఎంత రక్తం బయటికి పోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతోంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు.కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్య శాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించాడు. తన పరిశోధనల్లో నాలుగు రక్త వర్గాలను కనుగొన్నాడు. అవి %-ఞా, దీ, ఞాదీ, ా% అనే వర్గాలుగా విభజించాడు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్ గా వర్గీకరణ చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించా లనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈ మూడింటిలో ఎక్కువ మందం ఉన్న పొర, ఎండుగడ్డి రంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని “ప్లాస్మా” అంటారు. దీని దిగువన, అతి తక్కువ మందంతో ఉండే తెల్లటి పొర తెల్లరక్త కణాలు. అట్టడుగున దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్త కణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం 4000 విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవు తుంటాయి. అయితే దాతలు ఎవరైనా సరే రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరంలో రక్తం తగినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని “గ్రహీత” అని, ఇచ్చే వ్యక్తిని “దాత” అని అంటారు. తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసు లోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు.. 45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు, రక్తపోటు, నాడీ రేటు, గుండె కొట్టుకునే స్థితి, సాధారణంగా ఉన్నవారు రక్తాన్ని దానం చేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి 3-4 నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయొచ్చు. 18 ఏళ్లు నిండిన వారు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయొచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35 నుంచి 45 రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడు రూపాల్లో విభజిస్తారు. రెడ్ సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ అనే ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు. రక్తం అవసరమైనవారికే కాదు. దానిని దానం చేసే దాతలకూ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. రక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుంది. ఇది సాటిలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. తరచూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుము శాతం పూర్తి నియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం క్యాన్సర్ బారిన పడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేక రకాలైన రక్త పరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమకు తాము ఆరోగ్య వంతులుగా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకునే సదుపాయం ఉంది. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొవ్వు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉండి, శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం చేస్తుంది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హాని చేస్తుంది. కార్డియో వాస్కులర్ వ్యాధులను నివారించేందుకు రక్తదానం ఉపకరిస్తుంది. మహిళల్లో వయస్సు పెరిగిన తర్వాత రుతుస్రావం పూర్తిగా నిలిచి పోయినప్పుడు (మెనోపాజ్ సమయంలో) వారి శరీరంలో నిల్వ ఉండే ఐరన్ స్థాయిని సమతుల్యం చేసుకోవడానికి రక్తదానం చేయడం చాలా మేలు కలిగిస్తుంది.ఏటా మన దేశంలో 4 కోట్ల యూనిట్ల రక్తం అవసరమవుతుంటే, అందుబాటులో ఉన్నది కేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే.

మానవ రక్తానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు. రక్తదానం చేయడమంటే ఓ ప్రాణాన్ని కాపాడడమే. ప్రతీ రెండు సెకన్లకు దేశంలో ఎక్కడోచోట ఒకరికి రక్తం అవసరమవుతుంది. ప్రతి రోజూ కనీసం 38,000 మంది రక్తదాతల అవసరం ఉంది. అత్యధికంగా కోరుకునే రక్తం “ఒ” గ్రూప్ దేశంలో ఏటా కొత్తగా 10 లక్షల మంది క్యాన్సర్ బాధితులుగా తేలుతున్నారు. కీమోథెరపీ చికిత్స సందర్భంగా తరచూ వారికి రక్తం అవసరం ఉంటుంది. రక్తదాన ప్రక్రియ పావుగంటలో పూర్తవుతుంది. మన శరీరంలో 10 యూనిట్ల రక్తం ఉంటే, సుమారుగా 1 యూనిట్ రక్తాన్ని దానం చేయవచ్చు. దాని వల్ల దాత శరీరానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు.

ఆరోగ్య వంతుడైన దాత ప్రతీ 56 రోజులకు ఒకసారి ఎర్ర రక్తకణాలను డొనేట్ చేయవచ్చు. ఆరోగ్యవంతుడైన దాత కనీసం 7 రోజుల విరామంతో సంవత్సరానికి 24 సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేయవచ్చు. రక్తం కోసం ప్రతిరోజు ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. తలసేమియా లాంటి డేంజర్ వ్యాధిగ్రస్తులకైతే ప్రతి 15 రోజుల కోసారి బ్లడ్ ఎక్కించక పోతే బతకడం కష్టం. కనుక ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి, సాటి మనుషులను బతికించుకుందాం.

# ప్రతి కదలికకు కీళ్లే కీలకం

మన ప్రతి కదలికకూ కీలే.. కీలకం! జాయింట్లు మృదువుగా, సజావుగా, సున్నితంగా కదులు తుంటేనే... మన జీవితం హాయిగా, సుఖంగా సాగుతుంటుంది. అది వేళ్ల, మణికట్టు, భుజం, చివరికి పాదాల, వేళ్ల ఏ జాయింట్లు అయినా కావచ్చు.. మోకాలి కీళ్లు కావచ్చు. ఏ కదలికకైనా ఈ కీళ్లే కీలకం. మరి మన శరీరంలో ఈ కీళ్లు ఉగ్రరూపం దాలిస్తే కాలు, చేయి మెదపాలంటే కష్టం. మారు తున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు అనేక రకాల అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంటాయి. అందులో ఆర్థరైటిస్ కూడా ఒకటి. ఇది గ్రీకు పదాలైన “ఆర్త్రో” నుండి ఉద్భవించింది, అంటే “ఉమ్మడి”, మరియు “ఐటిస్”, అంటే “మంట”. మానవ ఆర్థరైటిస్ యొక్క మొట్ట మొదటి జాడలు క్రీ.పూ 4500 నాటివి. ప్రారంభ నివేది కలలో, ఆర్థరైటిస్‌ను చరిత్ర పూర్వ ప్రజల అత్యంత సాధారణ వ్యాధిగా సూచిస్తారు. కీళ్ల అరుగుదలనే ఆర్థరైటిస్ అంటాం. కీళ్ల నొప్పులు అధికంగా తుంటి, మోకాలులో వస్తుంటాయి. చేతి, మోచేతిలోనూ కీళ్ల నొప్పులు రావచ్చు. శరీరంలో మోకాలే పెద్ద కీలు. శరీర బరువును సగానికిపైగా మోకాలే మోస్తుంటుంది. వయసు పెరుగుతున్న కొద్దీ కీళ్లలో ఉండే కీలకమైన మృదులాస్థి అనే పదార్థం కరిగిపోతుంది. అది నిరంతరం కరుగుతూ మళ్లీ ఏర్పడు తుండటం దాని ప్రత్యేకత. అయితే 40-45 ఏళ్ల మధ్య మృదులాస్థి పున రుత్పత్తి తగ్గడం మొదల వుతుంది. దీంతో కీళ్లవాపు, నొప్పి, నడవలేక పోవడం వంటివి వస్తాయి. ఈ విధంగా జరగడాన్నే కీళ్ల నొప్పి లేదా ఆర్థరైటిస్ అంటారు. కీళ్లనొప్పికి జన్యు పరమైన కారణాలూ ఉంటాయి. ప్రధానంగా వయసు, జన్యు పరమైన కారణాలతోనే ఆర్థరైటిస్ వస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఎంకైలోడింగ్ ఆర్థరైటిస్ అనే 2 రకాలున్నాయి. సాధారణ ఆర్థరైటిస్‌కు ఈ రెండూ భిన్నం. ఈ రెండింటిలో ఉపశాఖలుగా మరో 15 ఆర్థరైటిస్‌లు ఉన్నాయి. ఒకసారి తగులుకుంటే వదిలి పెట్టవు. పూర్తిగా నిర్మూలించలేం. స్టెరాయిడ్స్ తదితర మందులు వాడటం వల్ల వీటిని నియంత్రించ వచ్చు. ఇక సోరియాసిస్ కూడా ఆర్థరైటిస్‌కు దారితీస్తుంది. రీటస్ డిసీజ్ అంటే కంటి చూపు మంద గించడం ద్వారా కీళ్ల నొప్పులు వచ్చే అవకాశ ముంది. ఇలాంటి జబ్బులు వస్తే 20-30 ఏళ్లకే ఆపరేషన్లు చేయాల్సి ఉంటుంది. గతంలో 50-60 ఏళ్లలో కనిపించే ఆర్థరైటిస్‌ను ఇప్పుడు 35-40 ఏళ్లలోనే చూస్తున్నాం. దీన్ని ముందుగా గుర్తించి నియంత్రణ చర్యలు తీసుకోక పోతే మున్ముందు నడవలేని, కదల్లేని పరిస్థితులు రావొచ్చని వైద్యులు హెచ్చరి స్తున్నారు. కింద కూర్చోవడం వల్ల, సాధారణ మరుగుదొడ్లు వాడినా మోకాలి నొప్పులు వస్తాయి. ఈ కీళ్లకు వచ్చే అతి పెద్ద సమస్య ఆర్థ్రైటిస్! అంటే కీలు లోపలంతా వాచి పోయి కదపాలంటేనే తీవ్రమైన నొప్పి, బాధతో జాయింటులో అరిగి పోవడం వల్ల రావచ్చు. దాన్ని “ఆస్టియో ఆర్థ్రైటిస్” అంటారు. ఇప్పుడు ఎక్కువ మంది అనుభవిస్తున్న మోకాళ్ల నొప్పుల బాధ ఇదే. ఇక ఒంట్లో ఏద్కెనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్లనొప్పి రావచ్చు. దీన్ని “ఇన్ఫెక్టివ్ ఆర్థ్రైటిస్’ అంటారు. సోరియాసిస్ వంటి చర్మ వ్యాధుల్లో కూడా కీళ్ల వాపు, నొప్పి పలకరించవచ్చు. దాన్ని “సోరియాటిక్ ఆర్థ్రైటిస్” అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, నీళ్ల విరేచనాల వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కూడా కీళ్ల వాపు రావచ్చు. దాన్ని “రియాక్టివ్ ఆర్థ్రైటిస్” అంటారు. చికున్‌గన్యా వంటి వైరల్ వ్యాధుల్లో కూడా కీళ్ల వాపులు రావచ్చు, వీటిని “వైరల్ రియాక్టివ్ ఆర్థ్రైటిస్” అంటారు. ఇలా కీళ్ల వాపుల్లో ఎన్నో రకాలు న్నాయి. అయితే ఇవన్నీ కూడా ఏదో ఒక ప్రత్యేకమైన, స్పష్టమైన కారణంతో వచ్చే కీళ్ల నొప్పులు! వీటికి భిన్నంగా... స్పష్టమైన కారణమేదీ తెలియ కుండానే ఆరంభమయ్యే అతి పెద్ద సమస్య... రుమటాయిడ్ ఆర్థ్రైటిస్! కీళ్లవాతం!! వేళ్లు, మణికట్టు వంటి చిన్న జాయింట్లను ఎక్కువగా పట్టి పీడించే ఈ కీళ్లవాతం.. దీర్ఘకాలం ఉండిపోయే సమస్య! దీన్ని నిర్లక్ష్యం చేస్తే శరీరంలో గుండె, ఊపిరితిత్తులు, కళ్ల వంటి ఇతరత్రా అవయవాలూ ప్రభావితమై పరిస్థితి మరింత విషమిస్తుంది. అదృష్టవశాత్తూ- దీన్ని పూర్తి నియంత్రణలోకి తీసుకు వచ్చే విధానాలు అందుబాటులో ఉన్నాయి. మన శరీరంలో ఒక అద్భుతమైన రక్షణ వ్యవస్థ ఉంది. అదే ‘రోగ నిరోధక వ్యవస్థ’. మనం వ్యాధుల బారినపడకుండా.. ఎటువంటి సూక్ష్మక్రిములూ మనపై దాడి చెయ్యకుండా నిరంతరం పహారా కాస్తుందీ వ్యవస్థ. రేయిం బవళ్లు ఈ బాధ్యతలను ఇది అద్భుతంగా నిర్వర్తిస్తుంటుంది. కానీ.. ఒక్కోసారి ఇది ఏకంగా మన శరీర భాగాల మీదే దాడి చేసేస్తుంది. ఫలితమే రకరకాల ‘ఆటో ఇమ్యూన్’ సమస్యలు. కీళ్లవాతం.. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ కూడా ఇలా తలెత్తే సమస్యే! ఇది మన కీళ్లలో ఎముకల మధ్య ఉండే మృదువ్కెన ‘సైనోవియం’ పొరను చూసి, దానిపై దాడి చేసి దెబ్బతీయటం ఆరంభిస్తుంది. దీంతో కీళ్లు ఎర్రగా వాచిపోవటం, నొప్పుల వంటి బాధలన్నీ ఆరంభ మవుతాయి. సాధారణంగా ఇతరత్రా కీళ్ల నొప్పుల్కెతే శరీరంలోని ఏదో ఒకవ్కెపు కీలుకు మాత్రమే వస్తాయి. కానీ రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌లో- ఒకేసారి రెండు వ్కెపులా వాపు కనిపిస్తుంది. అంటే ఉదాహరణకు కుడి చేతి వేలి కీళ్లు వాస్తే, ఎడమ చేతి వేలి కీళ్లు కూడా వాస్తుంటాయి. కుడి మణికట్టు కీలు వాస్తే, ఎడమ మణికట్టు కీలూ వాస్తుంది. అలాగే ఈ వాపు ఏకకాలంలో శరీరంలోని చాలా కీళ్లకూ రావచ్చు. కీళ్లవాతం ఏ వయసు వారికైనా రావచ్చుగానీ సాధారణంగా పెద్దవారి లోనే.. అదీ 30-60 ఏళ్ల మధ్య వయసు వారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. ముఖ్యంగా- ఇది మహిళల్లో ఎక్కువ. కీళ్లవాతం సాధారణంగా శరీరంలోని చిన్న కీళ్లతో మొదలవు తుంది. అంటే చేతివేళ్లు, మణికట్టు, కాలివేళ్ల వంటి వాటితో ఆరంభమై క్రమేపీ మోకాలు, తుంటి వంటి పెద్ద జాయింట్లకూ రావచ్చు. వాపు, నొప్పి వంటివన్నీ చిన్న జాయింట్లతో ఆరంభం కావటం దీని ప్రత్యేక లక్షణం. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ బాధితుల్లో చాలా కొద్దిమందికి మాత్రమే కీళ్ల మార్పిడి అవసరం అవుతుంది. కీళ్లవాతం కొంతకాలం పెరుగుతూ తగ్గుతూ ఉండటం దీని మరో ప్రత్యేకత. కీళ్లవాతం వచ్చిన తొలిదశలో కీళ్ల మీది పైపొర మాత్రమే దెబ్బతింటుంది. వ్యాధి ముదురుతున్న కొద్దీ క్రమేపీ అది కీళ్లను, లోపలి ఎముకలను కొరికేస్తుంది. ఇంకా తీవ్రమైతే కీళ్ల మధ్య ఖాళీ తగ్గిపోతుంది. దీంతో ఎముకల రాపిడి కారణంగా నొప్పి వస్తుంది. కొన్నాళ్లకు కీళ్లు మొత్తం దెబ్బతింటాయి. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌ను నియంత్రించు కోకపోతే - గుండె జబ్బులు, పక్షవాతం వంటివి పదేళ్ల ముందుగానే వచ్చే ప్రమాదం ఉంది. కళ్లు పొడిబారటం, లాలాజలం తగ్గిపోవటంతో పాటు గుండె చుట్టూ, వూపిరితిత్తుల చుట్టూ నీరు చేరటం వంటి ఇబ్బందులూ ఎదురవ్వచ్చు. వ్యాధిని సత్వరమే గుర్తించి చికిత్స ఆరంభిస్తే ఈ కీళ్ల మార్పిడి అవసరం అంతగా రాదు. చిన్న కీళ్లకు ఈ మార్పిడి అవకాశమూ ఉండదు. అందుకే మందులతో చికిత్సకే ప్రాధాన్యం ఇస్తారు. కీళ్లవాతం బాధితుల్లో చాలామంది పూర్తి విశ్రాంతిగా పడుకుంటూ వ్యాయామం మానేస్తుంటారు. ఇది సరికాదు. వ్యాయామం చేయకపోతే కీళ్లు గట్టిగా బిగుసుకు పోతాయి. కొన్నిసార్లు ఆపరేషన్ చేసినా ఫలితం ఉండక పోవచ్చు. మందులతో నొప్పి తగ్గాక వ్యాయామం మొదలెట్టాలి. నొప్పి తగ్గుతున్న కొద్దీ వ్యాయామం చేసే సమయాన్ని కూడా పెంచుకోవాలి. ఏరోబిక్, యోగా, నడక వంటి వ్యాయామాలు ఏవ్కెనా చేయొచ్చు. పొగ తాగకూడదు. బరువు పెరగ కుండా, శరీరానికి తగ్గట్లుగా ఉండాలి. ఆర్థరైటిస్‌ను ముందుగా గుర్తించకపోతే పనిచేసే సామర్థ్యం తగ్గిపోతుంది.

దీనివల్ల శరీరంలో కొవ్వు పెరిగిపోతుంది. ఫలితంగా గుండెకు చేటు తెస్తుంది. అలాగే మెటబాలిజం తగ్గుతుంది. దీంతో ఒత్తిడి పెరుగుతుంది. మన జనాభాలో సుమారు ఒక శాతం మంది దీంతో బాధపడు తున్నారు. కీళ్ల 20 శాతం అరుగుదల ఉంటే, దాన్ని పెరగకుండా చూసుకోవాలి. మృదులాస్థి పెరగడానికి మందులు ఇస్తారు. అవి వాడాలి. సైక్లింగ్, ఈత వంటివి చేయాలి. దీని వల్ల కీళ్లపై ప్రభావం చూపదు. నిర్ణీత మోతాదులో డాక్టర్ల సూచన మేరకు నడవవచ్చు. ఏదైనా సమతుల్య మైన శారీరక శ్రమ, వ్యాయామం అవసరం. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ దీర్ఘకాలిక సమస్య. కాబట్టి చికిత్స కూడా దీర్ఘకాలం, జీవితాంతం తీసుకోవాల్సి ఉంటుంది.

# కాళేశ్వరం విచారణ పూర్తి

## - 115 మందిని ఎంక్వయిరీ చేసిన పీసీఘోష్

**హైదరాబాద్ :** కేసీఆర్ మాత్రమే కాదు.. అప్పట్లో సీనియర్ ఎన్టీఆర్ కూడా బీఆర్కే భవన్ కు వెళ్లారు.. ఒకసారి వాయిదా పడిన తర్వాత.. ఎట్టకేలకు కాళేశ్వరం విచారణ కమిషన్ ఎదుట తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఆ తర్వాత పార్టీ కార్యకర్తలకు అభివాదం చేసుకుంటూ వెళ్లిపోయారు.కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో కమిషన్ కు తప్పు అనిపించిన విషయాలను ప్రశ్నల రూపంలో కేసీఆర్ ఎదుట సంధించింది. దానికి ఆయన సమాధానం చెప్పారు. కొన్ని దస్త్రాలు కూడా అందించారు. ఒక పుస్తకాన్ని కూడా కమిషన్ సభ్యులకు ఇచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు మొదలైన విచారణ దాదాపు 50 నిమిషాల పాటు సాగింది. విచారణ పూర్తయిన తర్వాత ఎర్రవల్లి ప్రాంతంలోని తన వ్యవసాయ క్షేత్రానికి కేసీఆర్ వెళ్లిపోయారు. కాళేశ్వరం కమిషన్ లో జస్టిస్ ఘోష్, కమిషన్ సెక్రటరీ మురళీధర్ కెసిఆర్ ను ప్రశ్నించినట్లు తెలుస్తోంది.. విచారణ నేపథ్యంలో బిఆర్కె భవన్ మొత్తాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. పకడ్బందీగా భద్రత ఏర్పాటు చేశారు. అక్కడికి మీడియా ప్రతినిధులను రాకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకున్నారు. ఇక గులాబీ కార్యకర్తలను చాలా దూరం నుంచే పోలీసులు నిలువరించారు. గులాబీ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులును విచారించారు, సీనియర్ నాబి ఆర్ కే భవన్ లో విచారణకు హాజరైంది కేసీఆర్ మాత్రమే కాదు. గతంలో సీనియర్ ఎన్టీఆర్ కూడా ఈ భవనంలో జరిగిన విచారణకు హాజరయ్యారు. మొత్తంగా ఈ భవనంలో అధికారులు నిర్వహించిన విచారణకు హాజరైన రెండవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. గతంలో మల్లెల బాబ్జి పై హత్యాయత్నం జరిగినప్పుడు సీనియర్ ఎన్టీఆర్ ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఆ కేసులో ఆయన విచారణకు హాజరు కావాల్సి వచ్చింది.. మాజీ ముఖ్యమంత్రి హోదాలో సీనియర్ ఎన్టీఆర్ తర్వాత బిఆర్కే భవన్లో విచారణ ఎదుర్కొన్న రెండవ మాజీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గెలిచారు.. వాస్తవానికి ఓపెన్ కోర్టులో విచారణ జరుగుతుందని భావించారు. కమిషన్ కూడా మీడియాకు ఇదేవిధంగా లీకులు ఇచ్చింది. కానీ తనకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో కెసిఆర్ వన్ టు వన్ విచారణను కోరారు. ఆయన విజ్ఞప్తిని అంగీకారంలోకి తీసుకున్న ఘోష్.. లోపలికి 9 మందిని అనుమతించింది.

అందులోకి వెళ్ళిన వారిలో హరీష్ రావు, పద్మారావు గౌడ్, బండారు లక్ష్మారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనా చారి, వద్దిరాజు రామచంద్రను లోపలికి అనుమతించారు. అయితే ఈలోగా బయట ఉన్న కేటీఆర్ మీడియా సమక్షంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ పై బిజెపి, కాంగ్రెస్ సంయుక్తంగా కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కమిషన్ చేసిన విచారణలో నిజాలు మొత్తం బయటపడతాయని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్, బిజెపికి తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు. ఇక ఇప్పటివరకు అధికారులు మొత్తం 114 మందిని విచారించింది. 115వ వ్యక్తిగా కేసీఆర్ ను విచారించింది. కేసీఆర్ ను విచారించడం ద్వారా.. కమిషన్ తుది ఘట్టాన్ని పూర్తి చేసింది.

## పలు శుభ కార్యాలలో హాజరైన చల్మెడ





వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం,రుద్రంగి మండల కేంద్రానికి చెందిన నరేష్-మాన్విక వివాహ వేడుకలు,కథలాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముష్కరి కిరణ్ - సింధుజ దంపతుల కూతుర్లు రిత్విక,అక్షయల నూతన వస్త్రాలంకరణ శుభకార్యాల కార్యక్రమంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మినరసింహారావు పాల్గొని, వారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ఆయా మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## చర్లపల్లి డివిజన్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



చర్లపల్లి (ప్రశ్నన్యూస్)చర్లపల్లి డివిజన్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కుషాయిగూడ,వీన్ రెడ్డి నగర్సాయికృష్ణఎంక్లేవ్,శివసాయినగర్,న్యూవాసవి శివ నగర్,వైష్ణవి ఎంక్లేవ్ , సోనియా గాంధీ నగర్,డిసి కాలనీ, చర్లపల్లి విలేజ్ ,బి ఎన్ రెడ్డి నగర్ లలో మంజూరుచేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను పరిశీలించి, కాలనీల సమస్యల పరిష్కారానికి అధికారులతో కలిసి పర్యటించారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వాటర్ వర్క్స్, జి హెచ్ఎంసి పరిధిలోని అన్ని పనులను ఎమ్మెల్యే దగ్గర వుండి పరిశీలించారు.పార్టీలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు.అనంతరం ఎమ్మెల్యే కుషాయిగూడ లోని బస్తి దవాఖాన నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయానికి రావాలని ఆదేశించారు.అంగడివాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడి నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పిల్లలకు మంచి ఆహారం అందించాలని సూచించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్అధికారులు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ కాలనీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం





పాపన్నపేట(ప్రశ్న న్యూస్) పాపన్నపేట్ మండలంలోని కొడపాక కాంప్లెక్స్ పాఠశాలలలో సామూహిక అక్షరాబ్యాసం కార్యక్రమం ను విజయవంతం గా కొడపాక ప్రైమరీ పాఠశాల లో ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడపాక జి హెచ్ ఎం కొండవీటి ఆరోగ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి హెచ్ ఎం ఆరోగ్యం మాట్లాడుతూ ఈ కార్యక్రమం చాలా సంతృప్తినిచ్చిందని .చిన్నపుడు నా పాప. బాబుకు చేసిన అక్షరాబ్యాసం గుర్తుకు వచ్చింది. ఈ కార్యక్రమం ప్రతి ఉపాద్యాయుడు. ఉపాద్యాయురాలు కు జీవితం గుర్తుండే కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దు.సురేష్.శాంతకుమారి. తదిత ర ఉపాధ్యాయులు మరియు సామూహిక అక్షరాబ్యాసం కార్యక్రమంలోలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం జూన్ 17న భారీ ధర్నాకు పిలుపు

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి : కడారి రాములు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలో జరిగిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత 11 ఏళ్లలో కార్మికులపై తీవ్ర అన్యాయం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ, "మునుపటి యూపీఏ ప్రభుత్వం 1996లో కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, లేబర్ కార్డుల చట్టాన్ని అమలు చేసి, నిర్మాణ రంగంలో వసూలు అయ్యే 1% సెస్ ఫండ్లను కార్మికుల సంక్షేమానికి వినియోగించేలా చట్టాన్ని రూపొందించింది. కానీ, ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిధులను ఎల్.ఐ.సి. లాంటి ప్రయివేటు రంగాల చేతికి అప్పగిస్తూ, కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయి" అని విమర్శించారు.కార్మిక సంక్షేమ బోర్డు నిధులను ఇతర రంగాలకు మళ్లించడం తగదని,కార్మికుల కోసం ఆ నిధులు ఖర్చు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో జూన్ 17న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, భవన నిర్మాణ రంగానికి చెందిన అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల పోశెట్టి, కుమ్మరి కొమురయ్య, కోరేపు శ్రీను, ఎల్ల దేవరాజు,ఎల్ల స్వామి,డప్పు శ్రీను,పర్లపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

# పోడుభూముల రైతులకు దిక్కువరు రేవంత్ రెడ్డి.?

- అందాలభామలు అన్నం పండించరు
  రేవంత్ రెడ్డి అన్నదాతలు అన్నం పండిస్తారు
- నాడు ఇచ్చిన మాట ఏమైంది పాల్వాయి ?
- నడవని జోడేడ్లు పాల్వాయి హరీష్, గేడెం నాగేష్
- యుద్ధవాతవరణంలో కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా
- పోడు భూములకు పట్టాలు ఇవ్వడంలో ఆలస్యం ఎందుకు.?
- పోడు భూముల కొరకు ప్రత్యేక చట్టం తీసుకొని రావాల్సిందే
- రైతులకొరకు అత్యవసర భేటీ ఎందుకు చెయ్యడం లేదు.?
- కొత్తగా అడవులను కొట్టకండి దశాబ్దాలుగా
  సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు జారీ చేయం55డి
- అందాల భామలకు సమయం ఇచ్చే
  రేవంత్ రెడ్డి రైతులకొఅకు సమయం ఇవ్వరా.?
- మంత్రి సితక్క, పొంగులేటి మీరు ఉండి ప్రయోజనం ఏంటి.?
- బార్డర్ లోపల ఉన్న సైనికులు రైతులు వారి పొట్టకొట్టకండి
- ఆపరేషన్ పోడు భూముల కొరకు పట్టాలు అనే నినాదంతో ఉద్యమిస్తాం
- కొనప్ప , ఆర్ఎస్పీ కి ధన్యవాదాలు.



అసిఫాబాద్ (ప్రశ్న న్యూస్) కొమురం భీం అసిఫాబాద్ జిల్లా, చింతలమానేపల్లి మండలం , దిందా గ్రామాల్లో రైతులు వారి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని చేస్తున్న పోరాటానికి సెల్యూట్ చేయాల్సిందే. అధికారంలో ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ పోడు రైతులకు న్యాయం చెయ్యడం లేదు ఎందుకని సూరన్న ప్రశ్నించారు. దున్నేవాడిదే భూమి అని నాడు కొమురం భీం భూ పోరాటం చెయ్యడం జరిగింది. సాక్షాత్తు కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా అని పేరు ఉన్నప్పటికీ ఇక్కడ ఆదివాసీ గిరిజనులకు న్యాయం జరగడం లేదు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూమిలో అటవీ అధికారులు మొక్కలు నాటడం ఏమిటి ? ఇప్పుడిప్పుడు అడవులను నరికి సాగు చేసుకుంటున్న భూములు కావు కదా అలాంటప్పుడు రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం రైతులపేరిట శాపంగా ఎందుకు మారుతుందో సమాధానం చెప్పాలి. రైతులకు రైతు కూలీలకు అండగా ఉంటాము అని చెప్పిన ముఖ్యమంత్రి ప్రస్తుతం కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లాలో జరుగుతున్న పోడు భూముల రైతులకు ఎం సమాధానం చెప్తారు ? ప్రతిపక్షంలో ఉన్న కొనేరు కొనప్ప , ఆర్ఎస్పీ మాత్రం పోడు భూముల రక్షణకోరకు పోరాటం చేస్తున్నారు. గెలిచిన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు అధికారంలోకి రాగానే పోడు భూములకు పట్టాలు ఇస్తాను చెప్పి ఇప్పుడు కనీసం రైతుల పోరాటనికి మద్దతు కూడా తెలపకుండా చేతులెత్తేశారు. వర్షాకాలం సమీపిస్తున్నవేళా రైతులను పొలలో వెళ్లకుండా అడ్డుకోవడం చాలా బాధాకరం పోడు భూముల కొరకు ప్రత్యక చట్టం తీసుకొని వచ్చి వాటికి పట్టాలు జారీచేసే పని ప్రభుత్వం త్వరగా చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాం.ప్రస్తుతం ఉన్న అడవులను కాపాడుకుందాం గతంనుండి సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇచ్చేలా ప్రభుత్వం దృష్టిసారించాలని కోరుకుంటున్నాం.కళ్లెదుట భూమి ఉన్న అందులో పంటలు వేయకుండా ఉద్యమాలు చేస్తున్న రైతుల బాధను పట్టించుకోండి. రాత్రణక పగలనక భూ పోరాటం చేస్తున్న రైతుకుటుంబాలకు పరిష్కరం చూపించండి.జోడెడ్ల లెక్క పనిచేస్తాం అని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఎంపీ కూడా ఏదో నామమాత్రంగా రైతులకొఅకు నిలబడినట్లు ఉంది కాని రైతులకు దీటుగా ఉద్యమస్ఫూర్తి పాల్వాయి హరీష్ కు గేడెం నాగేష్ కు లేదని స్పష్టం అవుతోందిప్రతిపక్ష నాయకులు అధికారపక్ష నాయకులు రాజకీయ స్వార్థంతో కాకుండా రైతుల సంక్షేమమే మొదటి ఎజెండాగా భావిస్తూ పోడు భూములకు పట్టాలు ఇచ్చేలా కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నాను.ప్రత్యేకంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు నిధులు నియామకాలు లేకుండా ఇబ్బందులు పడుతుంటే కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లావాసులు ముఖ్యంగా దిందా గ్రామస్తులు మా భూమి మాకు కావాలి మమ్మల్ని ఇబ్బందిపెట్టకండి అంటూ పోరాటం చేస్తున్నారు.పలుమార్లు మంత్రి సితక్క కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ వారు రైతులకు అండగా నిలబడడం లేదు. యుద్ధావాతవరణాలు సంభవిస్తున్నపుడు అత్యవసరంగా కేబినెట్ మీటింగ్లు పెట్టడం, అందాలభామలకొఅకు బడ్జెట్లు కేటాయించడం, పదులసార్లు ఢిల్లీ వెళ్లి చక్కర్లు కొట్టడం చేస్తున్నారు కానీ ఇక్కడున్న రైతుల కొరకు కనీసం ఒక్క నిమిషం కూడా ముఖ్యమంత్రి, మినిస్టర్లు, ఎమ్మెల్యే ఎంపీ మాట్లాడడం లేదు.దిందా గ్రామంలో కూడా యుద్ధ వాతావరణం ఏర్పడిందిఅటవీ అధికారులకు మరియు రైతులకు మధ్యలో యుద్ధ వాతావరణం ఏర్పడింది .రైతుల ఆకలికి రైతుల భూముల మధ్య యుద్ధవాతవరణం ఏర్పడింది.

బార్డర్ లో ఉన్న సైనికులు దేశ సేవకులు అయితే బార్డర్ లోపల ఉన్న రైతులు కూడా దేశ సేవకులే. దయచేసి పోడు భూముల కొరకు పోరాటం చేస్తున్న రైతులను దర్శించి ఏమాత్రం ఆలోచన చెయ్యకుండా వెంటనే అత్యవసరం సమావేశం ఏర్పాటుచేసి వెంటనే పోడు రైతుల భూములకు పట్టాలు ఇవ్వాలని సూరన్న అనే నేను డిమాండ్ చేస్తున్నాను. లేనట్లయితే రైతులకు మద్దతుగా ఆనాడు కొమురం భీమ్ పోరాటం చేసినట్లు నెడు కూడా పోరాటం చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పేదల కళ నెరవేరాల్సిందే

# ఎమ్మెల్యే నోట అభివృద్ధి మాట



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకం అర్హులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ తుకారం గేట్ లోని ఆయన నివాసంలో చెక్కులను పంపిణి చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలందరికి అందుతాయని, ఆర్థికంగా కొన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాల విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు.అలాగే ఏ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టనిది సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలు గ్యాస్ సిలిండర్,మహిళలను కోటీశ్వరులను చేసే పథకాలు ఇలా మహిళా సాధికారిత దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మరోసారి గుర్తు చేశారు. ప్రజల ఆశీర్వాదం రాష్ట్ర ప్రభుత్వం పై, సిఎం రేవంత్ రెడ్డి పై ఉండాలని, అప్పుడే ప్రజలకు సేవ చేయడానికి మరింత శక్తి వస్తుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఎమ్మార్వో పాండు నాయక్ పాల్గొన్నారు.

**2 పడకల గదుల పంచాయతీ:** రసూల్ పుర, రెండో వార్డులో నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్రూం ఇండ్లను ఎమ్మెల్యే శ్రీగణేష్ పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై ఎమ్మార్వో,గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించినా కూడా పనులు ఆసల్యమవడం పై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే. నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ముఖ్యంగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే గందరగోళంగా ఇండ్ల కేటాయింపులు చేశారని ఈ సారి అలా పునరావృతం కాకుండా నియోజకవర్గంలో మారేడ్ పల్లి,రసూల్ పుర, సిల్వర్ కాంపౌండ్ లో మొత్తం ఉన్న ఇండ్ల సంఖ్య,పోజిషన్ దృవీకరణ పత్రం ఇవ్వకుండా ఖాళీగా ఉన్నవి,నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్రూం ఇండ్ల వివరాలు, లబ్ధిదారుల సమాచారం ముందే తీసుకొని అర్హులు, అధికారులతో సమన్వయం చేసుకొని ఇండ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఎమ్మార్వో పాండు నాయక్, హౌసింగ్ డిపార్ట్ మెంట్ ఏఈ మహేష్, ఈఈ రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**చౌకధరల షాపులో తనిఖీలు ఎమ్మెల్యే:** రసూల్ పుర,వార్డు 2 నారాయణ జోపిడిలోని రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆకస్మికంగా తనిఖి చేశారు. రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు సన్న బియ్యం పంపిణీ జరుగుతున్న తీరుపై ప్రజల అభిప్రాయలను తెలుసుకున్నారు.గత సర్కారు లావు బియ్యం పంపిణీ చేసి అది తినలేక ప్రజలు, విద్యార్థులు ఇబ్బంది పడ్డ విషయం తెలిసిందే. ప్రస్తుతం కాంగ్రెస్ సర్కారు సన్న బియ్యం పంపిణీ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆర్థికంగా కూడా పేద కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**నీటి కష్టాల పై ఆర:** బోర్డు పరిధిలో ఉన్న ఎనిమిదో వార్డులో బొల్లారంలోని అంబేద్కర్ నగర్ కాలనీ వాసుల నీటి కష్టాలు ఇక దరిదాపుల్లో ఉండవని నిన్నటి నుంచి అందరిలో ఆనందం రెట్టింపం కావాలని పవర్ బోర్కు స్థానికులతో కలిసి ఎమ్మెల్యే కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ లోని ప్రజల ప్రతి సమస్యను పరిష్కరించడమే తన బాధ్యతన్నారు, అలాగే నియోజకవర్గాన్ని కనీ వినీ ఎరగని రీతిలో నాలుగురు మెచ్చేలా ఆదర్శంగా తయారు చేయడానికి కృషి చేస్తున్నానని, ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటానన్నారు.ఎంతో కాలంగా నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న కాలనీకు బోర్ వేసి నీటి కష్టాలు దూరం చేసి నందుకు స్థానికులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీగణేష్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలియచేశారు.

**పేదల కళ నెరవేర్చాల్సిందే:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సివిల్ ఏవియేషన్, డిఫెన్స్ లాండ్స్ లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న సుమారు 11వేల మంది సొంత ఇంటికల నెరవేర్చాలని ఎమ్మెల్యే శ్రీగణేష గతంలో పలు సందర్భాల్లో చర్చించిన విషయం విదితమే. అదిగాక శాసనసభలో కూడా ఈ ప్రస్తావన లేవనేత్తిన విషయం కూడా తెలిసిందే. అలాగే సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాలు గతంలో అందజేశారు.తాజాగా ఇదే అంశంపై తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ (బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకం) మేనేజింగ్ డైరెక్టర్ విపి గౌతమ్, రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని కేంద్రంతో భూ బదాలాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. పేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు కట్టిచ్చేలా చూడాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలో నిర్మిస్తున్న డబల్ బెడ్రూం ఇండ్ల నాణ్యత, లబ్దిదారులకు కేటాయింపులకు సంబంధించి విషయం పై చర్చించారు. నిర్మాణంలో ఉండగానే లబ్దిదారులకు ఇండ్లను కేటాయిస్తే వాటి నాణ్యత లబ్దిదారులే చూసుకుంటారన్న ప్రతిపాదనకు ఎండి సానుకూలంగా స్పందించారన్న విషయం తెలియజేశారు. ఏదేమైన సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో త్వరలోనే పేదల కష్టాలకు చెక్ పెట్టబోతున్నారు ఎమ్మెల్యే శ్రీ గణేష్.

## యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని

# విజయవంతం చేయండి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**

**తిరుపతి :** జిల్లాలో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు, యువత,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొనాలని, జూన్ 14న (నేడు) జిల్లాలోని అన్ని గ్రామాలలో, మండలాలలో,మున్సిపాలిటీలలో, జిల్లా ప్రధాన కేంద్రంలో నిర్వహించే యోగాంధ్ర ర్యాలీ, యోగా కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను పెద్ద ఎత్తున ప్రజలు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు తదితర వారిని భాగస్వాములను చేసి విజయవంతం చేయాలని ప్రతి కుటుంబంలో యోగ ఒక భాగం కావాలని ఆ దిశలో అధికార యంత్రాంగం కృషి చేయాలని, జిల్లా కలెక్టర్ గారు అందరు జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తాసిల్దారులు తదితర అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో మన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పలు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈనెల 14న జిల్లాలోని అన్ని గ్రామాలలో మండలాలలో డివిజన్లో మున్సిపాలిటీలలో జిల్లా ప్రధాన కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీలు, యోగ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అలాగే ఈనెల 17న శ్రీకాళహస్తి 18న తిరుపతి నందు 5,000 మందితో కార్యక్రమం 19 తేదీన సూళ్లూరుపేట నియోజకవర్గ బీవీ పాలెం నందు యోగాంధ్ర క్యాంపెయిన్ కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని అలాగే జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి విద్యార్థిని విద్యార్థులకు యోగా పై పలు పోటీలను నిర్వహించాలని సూచించారు. యోగాంధ్ర కార్యక్రమాల సమన్వయం జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి చేయాలని సూచించారు. డి ఎల్ డి వో లు వారి పరిధిలోని ఎంపీడీవోలు బాధ్యతగా కార్యక్రమంలో అంకితభావంతో భాగస్వాములు అయ్యేలా, పక్కాగా కార్యక్రమాల నిర్వహణ జరిగేలా వారికి సూచనలు ఇస్తూ, పర్యవేక్షించాలని అన్నారు.

మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలో యోగాంధ్ర కార్యక్రమాలు చక్కగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో యోగా కార్యక్రమాల నిర్వహణ నిర్వహించే వె?న్యూలు ఇన్చార్జి అధికారుల వివరాలను సత్వరమే అప్డేట్ చేయాలని తెలిపారు. యోగ కార్యక్రమాల ఫోటోలు వీడియోలు హెచ్డి క్వాలిటీ ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. యోగ కార్యక్రమంలో పాల్గొనే వారికి క్యూఆర్ కోడ్ ఉన్నటువంటి దాని ద్వారా వెన్యూ నందు పాల్గొనవచ్చు అని అన్నారు.

# కూల్చారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్.పి .డి.వి. శ్రీనివాస రావు

**విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కూల్చారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అక్కడి పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్.ఐ గౌసోద్దీన్ జిల్లా ఎస్.పి . శ్రీనివాస రావు వివరించారు. పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాలు, సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు పెండింగ్లో తీవ్రమైన నేరాల సి.డి ఫైల్స్, స్థిరాస్థి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో కల నేర ప్రవృత్తి కల వారిని ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని సిబ్బంది అంకితభావంతో విదులు నిర్వర్తించాలని కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. అలాగే ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియామాలు పాటించాలని తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. అలాగే బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్.పి స్టేషన్ అధికారులకు , సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీస్పీ శ్రీ. ప్రసన్న కుమార్ మరియు ఎస్పి ఇన్స్పెక్టర్ శ్రీ సందీప్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# చెప్పిన హామీలు నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరెల్లి అనిల్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ ఏదైతే ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చిందో అది ఒక్కటి నెరవేరుస్తుందని, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు , మరెల్లి అనిల్ తెలిపారు,ఆయన శుక్రవారం రోజు, పైతర గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారికి పత్రాలు అందజేశారు, ఈ సందర్భంగా మరేల్లి అనిల్ మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో నిరుపేదలైన లబ్ధిదారులకు, ఇక్కడ కూడా ఇండ్లు ఇవ్వలేదని వారు అన్నారు, అంతేకాదు, మంత్రివర్గ విసరణలో కూడా, దళితులకు చోటు కల్పించడం లేదన్నారు, ఇప్పుడు, ప్రజా ప్రభుత్వం ఇండ్లు లేని వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు, మరియు మంత్రివర్గంలో కూడా, నలుగురు దళితులు మంత్రులుగా

ఉండడం గర్వకారణంగా ఉందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికలకు ముందు ఏవైతే హామీలు ఇచ్చిందో అవి నెరవేరుస్తుంది, రుణమాఫీ, 500 గ్యాస్, 200 యూనిట్ల కరెంటు, మహిళలకు ఉచిత బస్సు రవాణా, 500 బోనస్, రైతు భరోసా ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఇలా ఎన్నెన్నో మంచి పనులు ప్రభుత్వం చేస్తుంటే, ప్రతిపక్షాలకు ఏం మాట్లాడాలో కూడా తెలియడం లేదని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు మాజీ ఎంపిటిసి శేఖర్ రెడ్డి యాదవ రెడ్డి కుమ్మరి భూమేష్ లక్ష్మీనారాయణ శివ కొండయ్య సత్తయ్య ప్రభాకర్ గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్య, ఉపాధి,యాదవుల సంక్షేమం కోసం నిరంతర కృషి

**- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు : బత్తుల మహేందర్ యాదవ్**

**- వేములవాడ పర్యటనకు విచ్చేసిన బీసీ నేతలకు ఘన సన్మానం**



వేములవాడ, (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర విద్యా వంతుల ఐక్యవేదిక అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్ వేములవాడ పర్యటనకు శుక్రవారం విచ్చేసిన నేపథ్యంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ, "బీసీ వర్గాల అభివృద్ధి కోసం ముందుండి పోరాడుతున్న నాయకులను సన్మానించడం మాకొక గౌరవంగా భావిస్తున్నాం. విద్యా, ఉపాధి, సంక్షేమ రంగాల్లో యాదవుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తాం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులు మొగిలి కర్ణాకర్, వేములవాడ మండల అధ్యక్షులు పార్వతి మహేష్,బీసీ సంఘం నాయకులు బండారి గవాస్కర్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా బోధన

**- నూతన విద్యా వ్యవస్థకు ప్రజా ప్రభుత్వం చర్యలకు శ్రీకారం**

**- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**

వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి పాఠశాలలకు ధీటుగా విద్యా ప్రమాణాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "బడి బాట" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఆయన, అంగన్వాడీ విద్యార్థులతో అక్షరాభ్యాసం కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.

### "విద్యా రంగంలో ప్రగతికి కట్టుబడి ఉన్నాం"

గత పదేళ్లలో విద్యలో చోటు చేసుకున్న నిర్లక్ష్యాన్ని తొలగించి, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో విద్యా రంగం బలోపేతం అవుతోందని పేర్కొన్నారు.ఇప్పటికే రాష్ట్రంలోని గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులందరికీ ఒకే రకమైన మెనూ ద్వారా రుచికరమైన పౌష్టికాహారం అందించబడుతోందని వివరించారు.

### నాణ్యమైన బోధనకు ప్రాధాన్యం

ఉపాధ్యాయుల సూచనలను పరిగణనలోకి తీసుకొని తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే విద్యార్థుల బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యను బోధిస్తోంది. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని తెలిపారు.

### విద్యా మౌళిక వసతులకు భారీ నిధులు



వేములవాడ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లు మంజూరయ్యాయని, రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.
అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా అనేక పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచినట్టు వెల్లడించారు. శిక్షణ శిబిరాలు, బదిలీలు,బడి బాట,పాఠ్య పుస్తకాల ముందస్తు పంపిణీ వంటి చర్యలు విద్యా రంగంలో బలాన్ని పెంచుతున్నాయన్నారు.

### ప్రత్యేక ఉపాధ్యాయుల సమావేశం

త్వరలో వేములవాడ నియోజకవర్గంలోని ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించినట్టు వెల్లడించారు. పాఠశాలల్లో సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం వేదికగా నిలుస్తుందని తెలిపారు.

# కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**- పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా**

**- తిప్పాపూర్ గోశాలలో 50 జతల కోడెల పంపిణీ**





వేములవాడ, (ప్రశ్న న్యూస్) కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 50 జతల కోడెలను 100 జీవాలను అధికారులు రైతులకు పంపిణీ చేశారు. ఇప్పటిదాకా మొత్తం 375 జతలు..750 జీవాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి,గోశాల కమిటీ సభ్యులు రాధా కృష్ణ రెడ్డి, పశు వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఆలయ ఈఓగా రాధభాయి బాధ్యతల స్వీకరణ

**- మాజీ ఆలయ ఈఓ వినోద్ రెడ్డికి ఘన వీడ్కోలు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) ప్రముఖ శైవక్షేత్రం వేములవాడ రాజరాజేశ్వర ఆలయంలో కొత్త ఇంచార్జి ఆలయ కార్యనిర్వాహణాధికారి (ఈఓ)గా రాధభాయి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం వేములవాడ ఆర్డీవోగా పనిచేస్తున్న రాధభాయిని రాష్ట్ర ప్రభుత్వం ఆలయ ఈఓగా అదనపు బాధ్యతలతో నియమించింది. ఈ సందర్భంగా రాధాభాయి శుక్రవారం ఉదయం ఆలయంలో రాజన్న స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కళ్యాణమండపంలో ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా, ఆలయ అసిస్టెంట్ ఈఓ బి. శ్రీనివాస్ శేషవస్త్రం,లడ్డూ ప్రసాదం అందజేశారు.



ఇకమరోవైపు, ఆలయ మాజీ కార్యనిర్వాహణాధికారి కె. వినోద్ రెడ్డి బదిలీ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనను ఇటీవల దేవాదాయ శాఖ మల్టీజోన్-2లో డిప్యూటీ కమీషనర్‌గా నియమించారు. ఆయనకూ కళ్యాణమండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనాలు అందించగా, డీఈ రాంకిషన్ రావు, మహిపాల్ రెడ్డి శేషవస్త్రంతో సత్కరించి లడ్డూ ప్రసాదం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు మాజీ ఈఓ వినోద్ రెడ్డికి సాదరంగా వీడ్కోలు చెప్పి, నూతన ఈఓ రాధభాయికి శుభాకాంక్షలు తెలిపారు.

# వేములవాడ ఆలయ రోడ్డుకు భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం పంపిణీ

**-40 మందికి నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేసిన అధికారులు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలో తిప్పాపూర్ బ్రిడ్జి నుండి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డును విస్తరించనుండటంతో భూములు కోల్పోయిన 40 మంది నిర్వాసితులకు నష్టపరిహారాన్ని చెక్కుల రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,వేములవాడ ఆర్డీఓ, రాజన్నాలయ ఇంచార్జి ఈఓ రాధాబాయి, కలెక్టరేట్ అధికారులు పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు. వేములవాడ ఆర్డీవో, రెవెన్యూ అధికారులు, ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.ఈ పరిహారం పంపిణీ ద్వారా ఆలయ రోడ్డుపై జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా ముందుకు సాగే అవకాశముందని అధికారులు తెలిపారు.

# జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరి బాధ్యతల స్వీకరణ



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం మిక్కిలినేని మను చౌదరి జిల్లా కలెక్టరేట్ ఛాంబర్లో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కీసర గుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థాన అర్చకులు వేదోచ్చరణ మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డీఓలు, ఎమ్మార్వోలు, పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు.

# ఉప్పల శ్రీనివాస్ గుప్త ని సన్మానించిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు



ఉప్పల్ ( ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఉప్పల శ్రీనివాస్ గుప్త ను ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజా సమస్యలపై ఎనలేని సేవలు అందిస్తూ యు ఎస్ జి ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యతరగతి మహిళలకు వివాహానికి ఆర్థికంగా తోడ్పడుతూ, కరోనా సమయంలో పెద్ద ఎత్తున సేవ కార్యక్రమాలు చేపట్టి ప్రజల హృదయాలను గెలుచుకున్నారని అనతి కాలంలోనే ప్రజా నాయకుడిగా గొప్ప పేరు సంపాదించుకున్నారని ఉప్పల శ్రీనివాస్ గుప్త ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవిని ఇచ్చిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రాజు, సురేష్ గుప్త, ఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రక్షకులకే రక్షణ కరువు

## - యాదగిరిగుట్ట పై మహిళా హోంగార్డ్‌లపై దాడి

- సెల్ ఫోన్లు తీసుకు వెళ్ళొద్దనందుకు దాడికి పాల్పడిన మహిళలు
- మహిళ హోంగార్డ్లపై దాడి జరిగిన ఉన్నతాధికారుల మౌనమా.?
- స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన హోంగార్డ్ పార్వతీ, సుమతి
- దాడి చేసిన వారిపై కేసు నమోదు చేశారా.? లేదా.?
- ఈవో వెంకట్రావు స్పందించేనా.? కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేసేనా.?













యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) యాదగిరిగుట్టలో మహిళ రక్షక భటులకే రక్షణ కరువైందా.? కొంతమంది భక్తులు యాదగిరిగుట్టపై విధులు నిర్వహించే మహిళ హోంగార్డులపై దాడులు నిర్వహించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ప్రతినిత్యం లక్షలమంది భక్తులు వచ్చే యాదగిరిగుట్టపై పూర్తి స్థాయిలో రక్షణ వ్యవస్థ ఉంది. టెంపుల్ హోంగార్డ్స్ గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు ప్రస్తుతం మరింత పటిష్టమైన బందోబస్తు కోసం సిఐఎస్ఎఫ్ కు అప్పగించారు అయితే పార్వతి అనే హోంగార్డ్ సాయంత్రం ధర్మ దర్శనం వద్ద విధులు నిర్వహించే సమయంలో కొంతమంది మహిళలు సెల్ఫోన్లతో ఆలయంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్ఫోన్లను గుడిలోకి తీసుకు వెళ్లకూడదని సెల్ ఫోన్ కేంద్రంలో వాటిని పెట్టి రావాలని అక్కడ వీధిలో ఉన్న హోంగార్డ్ పార్వతి భక్తులకు తెలిపారు. అయితే మహిళా భక్తులు సెల్ఫోన్లను సంచులలో ఒక బాలుని అంతర్భాగాలలో దాచి గుడిలోపడికి తీసుకువెళ్లే ప్రయత్నం చేయడంతో దానిని గమనించిన సిబ్బంది పార్వతి అడ్డుకున్నారు. ఎట్టి పరిస్థితులలో సెల్ ఫోన్లను ఆలయంలోకి అనుమతించబోమని కటాకండిగా తెలపడంతో మహిళా భక్తులు ఆగ్రహానికి గురై మహిళ హోంగార్డులతో వాగ్వాదానికి దిగారు. అయినా మహిళా హోంగార్డులు ఒప్పుకోకపోవడంతో ఆగ్రహించిన మహిళా భక్తులు హోంగార్లపై దానికి దిగారు. హోంగార్డ్ పార్వతి ని కొట్టుతూ చేతులు కొరుకుతూ ఇష్టం వచ్చిన దగ్గర గోర్లతో రక్కుతూ జడలు పట్టి గుంజడంతో పక్కనే ఉన్న మరో మహిళా హోంగార్డ్ సుమతి వచ్చారు. ఆమెపై కూడా మహిళా భక్తులు దాడికి దిగి ఇద్దరి మహిళా సిబ్బందిపై దాడులు చేయడం అక్కడ చూసే భక్తులను ఆశ్చర్యానికి గురి చేసింది. విధులలో ఉన్న హోంగార్డులపై దాడులు చేయడంతో పాటు వారిపై అసభ్య పదజాలాధులతో దూషించారని రక్తం బయటికి వచ్చే విధంగా కొరకడం చేశారని వాళ్ళు బోరున విలపించారు. ఈ దాడి పై మహిళా హోంగార్డులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు అధికారులు మహిళా హోంగార్లపై దాడి జరిగిన పెద్దగా స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. దాడికి పాల్పడ్డ భక్తులపై కేసు నమోదు చేశారా.? లేదా.? వాళ్లకు విచారణ పిలిపిచ్చారా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఒకవేళ పోలీసులు కేసులు నమోదు చేయకుంటే కొంతమంది భక్తులు సెల్ఫోన్లను ఆలయంలోకి తీసుకువెళ్లే ప్రమాదం ఉందని అలాగే దాడులకు కూడా తెగపడే అవకాశాలు ఉన్నాయని భక్తులు పేర్కొంటున్నారు. ఈ సంఘటనపై ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు సీరియస్ గా స్పందించాలని దాడికి పాల్పడ్డ వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# మత్తు బజార్లో “మంగ్లీ పకడగైయా







గంజాయి పరీక్షలో 9 మందికి పాజిటివ్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఉత్తరం,దక్షిణ తేడా లేకుండా ప్రముఖులు మత్తుకు బానిసలౌతున్నారు.గత పదేళ్ల క్రితం బొంబాయికు చెందిన సినీ ప్రముఖులు డ్రగ్స్ రాకెట్ ముఠాతో సంబంధాలు ఉన్నాయని,సెలబ్రిటీల పుట్టినరోజు, గెట్ టు గెదర్ కారిక్రమాల్లో మత్తుతో మజా చేసుకున్నారు.అప్పట్లో కొంత మందిని అదుపులోకి తీసుకున్న బొంబాయి టార్స్ ఫోర్స్ పోలీసులు.దేశాన్నే ఊపేసిన ఈ అంశం.దాని తర్వాత దక్షిణానికి పాకి మారుమూల గ్రామాల్లో సైతం మాదక ద్రవ్యాలు అంగట్లో సులభంగా లభిస్తున్నాయి. అలాగే తెలంగాణ రాష్ట్రంలో సైతం వెండి తెరకు చెందిన ఎంతో మందిని సైతం అప్పటి ఎక్సైజ్ కమీషనర్ అకున్ సబర్వాల్ అదుపులోకి తీసుకుని విచారించిన విషయం అందరికి తెలిసిందే. అయినా కూడా వెనుకాడక ఏదో ఒక చోట అడ్డంగా దొరికిపొతున్నారు సెలబ్రేటిలు.ఈ నేపథ్యంలో మొన్న ఆదివారం రాత్రి రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని ఈర్లపల్లి గ్రామ శివారులో ఉన్న త్రిపుర ఫామ్ లో సింగర్ మంగ్లీ బర్త్డే వేడుకల్లో 9 మందికి డ్రగ్స్ పాజిటివ్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు.ఈర్లపల్లి గ్రామ శివారులో త్రిపుర పాములో ఆదివారం రాత్రి సింగర్ మంగ్లీ బర్తడే వేడుకలు నిర్వహిస్తున్నారని సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు. ఈ వేడుకలకు దాదాపు 50 మంది వరకు ప్రముఖ గాయని మంగ్లీ సన్నిహితులు,సినీ ఇండస్ట్రీకి చెందిన వాళ్ళు హాజరైనట్లు గుర్తించిన పోలీసులు.ఈ పార్టీలో తొమ్మిది మందికి గంజాయి పాజిటివ్ వచ్చినట్లు వారికి పరీక్షలు నిర్వహించామని పోలీస్లు తెలిపారు.అలాగే అర్ధరాత్రి రెండు గంటల తరువాత ఎస్ఓటి పోలీసులు త్రిపుర ఫామ్ హౌస్ పై ముకుమ్మడి దాడులు చేపట్టారు.పోలీసుల దాడుల్లో దాదాపు 45 మందికి గంజాయి పరీక్ష నిర్వహించగా తొమ్మిది మందికి పాజిటివ్గా రావడంతో అధికారులు ఎన్డిపీఎస్ యాక్టు,సౌండ్ పొల్యూషన్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన ఎస్ఓటి పోలీసులు.అదిగాక రేవ్ పార్టీలో నిర్వాహకులు విదేశీ మద్యం సైతం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు అధికారులు.త్రిపుర ఫాం హౌస్ లో గంజాయి సేవించిన వారిలో దామోదర్ రెడ్డికి పాజిటివ్ రావడం జరిగింది.దామోదర్ రెడ్డి అనే వ్యక్తి ఈవెంట్ ఆర్గనైజర్ మేఘవత్ దునే స్నేహితుడిగా గుర్తించిన పోలీసులు.అలాగే పలువురు పై కేసు నమోదైన వారి వివరాలు:1.మంగ్లి ఫోక్ సింగర్ 2. దునే మెగారాజ్ఈవెంట్ ఆర్గనైజర్.3.శివరామకృష్ణ త్రిపుర అసిస్టెంట్ మేనేజర్ 4.దామోదర్ రెడ్డి ఈవెంట్ ఆర్గనైజర్ స్నేహితుడు. సౌండ్ పొల్యూషన్,ఎక్సైజ్ పర్మిషన్ ,ఈవెంట్ పర్మిషన్ నిషేధిత గంజాయి సేకరణ వంటి వారిపైన (ఎన్ డి పి ఎస్). యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మొత్తం 22 మంది ఉండగా 10 మందికి పరీక్షలు నిర్వహించగా ఒకరికి పాజిటివ్ వచ్చినట్లు పోలీస్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

ఆమె బర్తడే అయోమయం:మంగ్లీ బర్త్ డే వేడుకల కేసుకు సంబంధించి రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ వివరాలు:

చేవెళ్లలోని త్రిపుర రిసార్ట్స్ లో ఎలాంటి అనుమతులు లేకుండా డీజే,లిక్కర్ ఏర్పాటు చేశారు.రిసార్ట్ మేనేజర్ శివరామకృష్ణ,డీజీ ఆపరేటర్ మేఘనాథ్,మంగ్లీతో పాటు దామోదర్ రెడ్డి పై కేసులు నమోదు చేశాం.డ్రగ్స్ సేవించిన దామోదర్ రెడ్డికి టెస్టులు నిర్వహించి విచారిస్తున్నట్లు అధికారులు వెల్లడి.మొత్తం పార్టీలో 25 మంది పాల్గొన్నారు.వారిలో వృద్ధులు మినహాయిస్తే మిగతావారందరికి టెస్టులు నిర్వహించాం.అర్ధరాత్రి 12 తర్వాత ఎస్ఓటి,లోకల్ పోలీసులు కలిసి రైడ్ చేసినట్లు,అలాగే సంఘటన స్థలంలో సెలబ్రిటీ మంగ్లీ పోలీస్ అధికారులు విధులకు ఆటంకం కల్పించే విధంగా వ్యవహరించడం చట్టరీత్యా నేరం,సౌండ్ పొల్యూషన్ , లిక్కర్ లైసెన్స్ లేనందున నలుగురిపై కేసులు

## రైతులకు యూరియా కష్టాలు

**జగిత్యాల** జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలోని విశాల సహాకార సంఘం కార్యాలయం వద్ద రైతులు ఉదయం నుంచే యూరియా కోసం పాస్ బుక్ జిరాక్స్ లు లైన్లో పెట్టి పడిగాపులు కాస్తున్నారు. మేము వ్యవసాయ పనులకు పోవాల లేదంటే గంటల తరబడి లైన్లో నిలబడాలని ఆవేదన వ్యక్తం చేసారు.

## రామాయంపేట వాసి
## ముంబైలో సముద్రంలో గల్లంతు

**మెదక్** మెదక్ జిల్లాలో విషాదం నెలకొంది. ముంబై లో సముద్రం చూడటానికి వెళ్లి రామాయంపేట వాసి గల్లంతు అయ్యాడు. కుటుంబ సభ్యులతో రాము(34) గురువారం బోట్ లో ప్రయాణం చేస్తూ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. బోట్ దిగి వస్తున్న క్రమంలో అలలకు సముద్రంలో కొట్టుకుపోయి గల్లంతు అయ్యాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

## అటో బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

**గుంటూరు** గుంటూరు చిలకలూరిపేట మండలం, తాతపూడి జాతీయ రహదారిపై చిలకలూరిపేట నుంచి మార్టూరు వైపు ఓవర్ లోడుతో వెళ్తున్న ఆటో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలో ఉన్న పచారి సరుకులు మొత్తం రోడ్డుపై పడిపోయాయి. సమాచారం అందుకున్న 108

## జనసేన కార్యాలయంలో వేడుకలు

**విశాఖపట్నం** విశాఖలోని సీతంపేటలోని జనసేన పార్టీ నగర కార్యాలయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా పార్టీ నేతలు కేక్ కట్ చేసి వేడుకలు చేశారు.వైఎస్సార్‌సీపీ దుష్ట పాలన అంతమై, కూటమి ప్రభుత్వం సుస్థిర పాలన అందిస్తున్నందుకు ఆనందోత్సాహాలతో జనసేన నగర కార్యాలయంలో మిఠాయిలు పంచుకున్నారు.కూటమి ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని అన్నారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు బాధాకరం

**విజయవాడ** రాష్ట్ర మహిళలపై అనుచిత వ్యాఖ్యలు బాధాకరమని రాష్ట్ర మహిళా కమిషన ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. విజయవాడలో రాయపాటి శైలజ మాట్లాడుతూ పొలిటికల్ పార్టీల ముసుగులో కొందరు న్యూస్ ఛానెల్స్ నడుస్తున్నారన్నారు. జర్నలిస్టు, అనలిస్టు ముసుగులో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు బాధాకరమన్నారు. రాష్ట్రంలో పోలీసు యంత్రాంగం కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్టు చేసి సరైన పని చేసిందన్నారు. క్షమాపణ చెప్పినా దానిలో అహంకార ధోరణే ఉందన్నారు.

## మహిళలను మోసం చేస్తున్న కూటమి సర్కార్

**విజయవాడ** కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద లబ్ధిదారుల ఖాతాల్లో 13 వేలు మాత్రమే వేసిందని వైసీపీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ అన్నారు. కూటమి సర్కార్ మహిళలను మోసం చేశారన్నారు. అమ్మ ఒడి అర్థ ఒడి అని మాట్లాడిన నారా లోకేష్ నేడు 2,000 ఎందుకు తగ్గించి వేస్తున్నట్టు? మహిళల మీద ఎంతో ప్రేమ ఉన్నట్టు నటిస్తున్న టీడీపీ నాయకులు మహిళలకు ఇవ్వాల్సిన ఆడబిడ్డ నిధిని ఖ4 లో భాగంగా చేసి మోసం చేస్తారా? అని ఫైర్ అయ్యారు.

## మలక్పేట్ ఇన్స్పెక్టర్ నరేష్, ఎస్ఐ నవీన్ లపై ఏసీపీకి
## ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

**హైదరాబాద్** మలక్పేట్ పోలీసు స్టేషన్ పరిధిలోని నమోదైన కేసుల పై నిర్లక్ష్యం వహిస్తున్న ఇన్స్పెక్టర్ నరేష్, ఎస్ఐ నవీన్ ల పై బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్ మాలక్పేట్ ఏసీపీ సుబ్బిరామ రెడ్డికి ఫిర్యాదు చేశారు. గతంలో ఓ ఆక్సిడెంట్ కేసులో నిర్లక్ష్యం వహించడమే కాకుండా ఇచ్చిన ఫిర్యాదు లేదని చెప్పాడని ఆవేదన చెందారు. నిన్న జరిగిన అక్రమ నిర్మాణం పై పలు మార్ల అపార్మెంట్ వాసులు ఎస్ ఐ నవీన్ కు ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యం వహించాడని, ముందుగానే పట్టించుకుంటే బహ్మోనందం పై దాడి జరిగేది కాదని తెలిపారు. అపార్మెంట్ దాడి కేసులో నలుగురు ని అరెస్టు చేశారు... కానీ అపార్మెంట్ లో అక్రమ భవనం నిర్మాణానికి పునుకున్న బిల్డర్ మసియుద్దీన్ పై కేసు నమోదు చేయకపోవడం దారుణమని పేర్కొన్నారు

## పేర్ని నానికి మతిభ్రమించింది

**మచిలీపట్నం** పేర్ని నాని నకిలీ పట్టాల వ్యవహారంలో మంత్రి కొల్లు రవీంద్ర మీడియా సమావేశం నిర్వహించారు. అరెస్ట్ భయంతో పిచ్చి పిచ్చి ప్రేలాపనలు మాట్లాడుతున్నాడు. చరిత్రలో చూశాం.. అవాకులు చవాకులు పేలిన అనేక మంది కాలగర్భంలో కలిసిపోయారు. తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని విమర్శించారు. ఎన్నికల్లో తన కొడుకుని గెలిపించుకోవడం కోసం పడరానిపాట్లు పడి, చేయరాని తప్పులు చేశారు. దొంగ పట్టాలు సృష్టించి అమాయక పేద ప్రజలకు పంచి పెట్టి మోసం చేశారని అన్నారు.ఆ నాడు తహశీల్దార్ కార్యాలయంలో అర్ధరాత్రి పూట దొంగ పట్టాలు తయారు చేయడాన్ని మేం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నాం. స్ట్రీట్ ఫీల్డ్ పేరుతో పట్టాలు ఇచ్చి పేదలను మోసం చేశావ్. నాడు నువ్వు ఇచ్చిన దొంగ పట్టాలపై విచారణ జరుగుతుంటే గజ గజ వణికిపోతున్నావ్. తండ్రీ కొడుకులు ఇద్దరూ పారిపోయి హైకోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ పిటీషన్ కు పిటీషన్ వేశావ్. ఎన్నికల కోడ్ వచ్చే వరకు తహశీల్దార్ గా సునీల్ ఉన్నాడని చెబుతున్నావ్.. ఎక్కడ ఉన్నాడో చెప్పు. కోడ్ వచ్చిన సమయంలో సునీల్ అనపర్తిలో ఉన్నాడు. నీకు నీ భార్య మీద అంత ప్రేమ ఉంటే పేదల బియ్యం బొక్కేవాడివా..? నీ గోడౌన్ నుండి కాకినాడ పోర్టుకు వెళ్లిన ప్రతి లారీ సీసీ ఫుటేజ్ టోల్ గేట్ల దగ్గర సీసీ కెమెరాలలో రికార్డ్ అయ్యాయి. న్యాయాధికారి ఆదేశాలతోనే నీ భార్యను విచారించారని అన్నారు.ప్రెస్ మీట్ లు పెట్టి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్న నిన్ను చూసి రాష్ట్ర ప్రజలంతా ఒక బఫూన్ లా చూస్తున్నారు. నీలాంటి వాళ్లు రాజకీయాల్లో అనర్హుడివి.. నీపై అనర్హత వేటు వేయాలి. గతంలో 6400 టిడ్కో ఇళ్లు కడితే పేదలు ఇవ్వడానికి మీకు ఎందుకు మనసు రాలేదు. ఇళ్ల స్థలాల పేరుతో భూములు కొని కమిషన్లు కొట్టుకున్న వ్యక్తి పేర్ని నాని. గ్రామాల్లో స్మశానాలను సైతం కాజేశారు. మెడికల్ కాలేజ్ భూముల కొనుగోళ్లలో అవినీతి జరిగిందని కాగ్ మొట్టికాయలు వేయడం నిజం కాదా..? గిలకలదిండిలో సీఆర్జెడ్ భూములు ఇస్తే పట్టాలు రావని ఆ నాడు పోరాడం. కలెక్టర్ ని కోర్టు భూములు ఎక్కే పరిస్థితి తీసుకొచ్చావ్. ఆ నాడు నేను చేసిన పోరాట ఫలితంగానే నువ్వు అక్కడి పేదలకు భూములు కొని ఇచ్చారు. ఆ భూముల కొనుగోళ్లలోనూ కమిషన్లు కొట్టుకున్నారు.

బందరుకోటలో గతంలో నువ్వు ఇచ్చిన దేవనబోయిన రాము భూములకు ఇప్పటికీ పట్టాలు రాని పరిస్థితి. బందరు పోర్టును నేనే కట్టా.. నేనే కట్టా అంటున్నావ్. ఆనాడు మేం చేసిన ఉద్యమ ఫలితమే బందరు పోర్టు. 2006లో బందరు పోర్టును రాజశేఖరరెడ్డి గోగులేరుకు తరలిస్తే నాకు అభ్యంతరం లేదని సంతకం పెట్టిన వ్యక్తివి నువ్వు. ఆ తర్వాత మేం చేసిన ప్రజా ఉద్యమానికి దిగి వచ్చి మా అమ్మ మీద ఒట్టు.. పెదపట్నంలోనే పోర్టు అన్న వ్యక్తివి కూడా నువ్వే. 2014 ఎన్నికల్లో పోర్టు పనులు ప్రారంభించకపోతే కోనేరుసెంటర్ లో మోకాళ్లపై నిలబడి ముక్కును నేలకు రాసి రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న వ్యక్తి నువ్వు కాదా..? పిచ్చి పిచ్చి వాగుడు వాగిన వ్యక్తి పేర్ని నాని. 2014లో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ల్యాండ్ పూలింగ్, ల్యాండ్ పర్చేజింగ్, భూసేకరణ పాలసీల కింద భూములు సేకరించాం. భూముల సేకరణలో అనేక ఇబ్బందులు పెట్టావ్. రెండు సార్లు జగన్ ని తీసుకొచ్చి భూములు ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేశావ్. వీటన్నింటినీ అధిగమించి పోర్టు పనులు ప్రారంభిస్తే 2019లో అధికారంలోకి వచ్చిన మీరు ఆ పనులు ఆపివేశారు. అప్పటి ఎంపీ బాలశౌరి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి కొంత నిధులు తెస్తే ఎన్నికల ముందు పోర్టు పనులు ప్రారంభించారు. నేడు ఆ పనులను 67% మేం పూర్తి చేశాం. 2026 జూన్ తర్వాత పోర్టును ఆపరేషన్ లోకితీసుకువస్తామని అన్నారు.

## విద్యా వ్యవస్థలో సమూల
## మార్పులు తెస్తున్న లోకేష్

- ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం సిఫార్సు లేఖలిచ్చే పరిస్థితి రావాలన్నది ధ్యేయం
- పాలకుల బొమ్మలు లేకుండా నాణ్యమైన కిట్లు
- నగరంలో మూడు స్కూల్స్ హైస్కూల్స్ గా అప్ గ్రేడ్ చేసాం
- సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్ల పంపిణీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

**రాజమహేంద్రవరం :** ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే విధంగా విద్యావ్యవస్థలో సమూల మార్పులకు మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు (వాసు) చెప్పారు. సిటిలో అప్ గ్రేడ్ అయిన అన్నపూర్ణమ్మపేట సీనియర్ నేషనల్ బేసిక్ స్కూల్, వి ఎల్ పురం శ్యామలాంబ మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్, మోరంపూడి స్పెషల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ ను శుక్రవారం ఉదయం ఆయన పంపిణీ చేసారు. ఆయా పాఠశాలల్లో అప్ గ్రేడ్ చేసిన తరగతి గదులను ప్రారంభించి ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రయివేటు పాఠశాలల్లో సీట్లకు సిఫార్సు లేఖల కోసం తల్లిదండ్రులు వస్తూ ఉంటారని గుర్తుచేసారు. అయితే వచ్చే రెండు మూడేళ్ళలో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా సీటు కోసం సిఫార్సు చేయమని తమ దగ్గరకు లేఖల కోసం వచ్చేలా విద్యావ్యవస్థలో మార్పులు రాబోతున్నాయని అన్నారు. ఆ దిశగా మంత్రి లోకేష్ మార్పులు తెస్తున్నారని ఆయన అన్నారు. గతంలో ఇచ్చిన విద్యాకిట్లకు ఇప్పటికీ ఎంతో తేడా ఉందని ఎమ్మెల్యే వాసు చెబుతూ, గతంలో జగనన్న బొమ్మలు ఉండేవని, ఇప్పుడు పాలకుల బొమ్మలు కాకుండా రాష్ట్రపతిగా చేసిన ఉపాధ్యాయుడైన డా సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతొ ఆయన బొమ్మ వేసి కిట్లు ఇప్పుడు ఇస్తున్నామని అన్నారు. గతంలో యూనిఫారంలు, బ్యాగులు ఏమాత్రం నాణ్యత లేకుండా ఉండేవని, ఇప్పుడు అత్యంత నాణ్యత గల బ్యాగులు, యూనిఫారంలు ఇస్తున్నామని ఎమ్మెల్యే వాసు చెప్పారు.

ఇక ఇప్పటివరకు పాఠశాల స్థాయిలోనే మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తే, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం ఉంటేనే బాగా చదువుతారని భావించి జూనియర్ కాలేజీల్లో కూడా మధ్యాహ్నం భోజన పథకం మంత్రి లోకేష్ ప్రవేశపెట్టినట్లు ఆయన చెప్పారు. గతంలో జగనన్న గోరుముద్ద వంటి పేర్లతో పథకాలు పెడితే, కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుతొ మధ్యాహ్నం భోజన పథకాన్ని అందుబాటులోకి తెచ్చిందని ఎమ్మెల్యే వాసు హర్షద్వానాల మధ్య చెప్పారు. డొక్కా సీతమ్మ ఓపిక ఉన్నంతకాలం ఎవరు ఆకలితో వచ్చిన లేదనకుండా కాదనకుండా కడుపునిండా భోజనం పెట్టి పంపించిన డొక్కా సీతమ్మ దాతృత్వాన్ని గుర్తించి ఆనాటి బ్రిటిషు ప్రభుత్వం ప్రశంసించిందని అటువంటి మహనీయురాలి గురించి విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశ్యంతో ఈ పేరు పెట్టినట్లు ఆయన చెబుతూ ఇదీ కూటమి ప్రభుత్వ విశాలమైన ఆలోచనకు నిదర్శనమన్నారు. అలాగే సిటిలోని సీనియర్ నేషనల్ బేసిక్ స్కూల్, శ్యామలాంబ స్కూల్, మోరం పూడి స్కూల్స్ లో 8వ తరగతి వరకు మాత్రమే ఉండగా, తల్లిదండ్రుల విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుని హైస్కూల్స్ గా మార్చాలని ప్రతిపాదన పంపిన వెంటనే ప్రభుత్వం ఆమోద ముద్ర వేసిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు.

ఇక ఇన్నాళ్లూ భయపడుతూ వస్తున్న బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ ల పని కూడా పడుతున్నామని, ఇప్పటికే చాలామందిని గుర్తించామని, ఇంకా ఎవరైనా ఉంటె తమ దృష్టికి తీసుకొస్తే చర్యలు చేపడతామని, భయం లేకుండా స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన చెప్పారు. ఏవైనా తేడా వస్తే గతంలో ప్రశ్నించడానికి భయపడే పరిస్థితులు ఉండేవని ఇప్పుడు అలాంటిదేమీ ఉండదని, ఏ సమస్య వచ్చినా మీ శాసనసభ్యునిగా నేను ఉన్నానని అలాగే పైన ఒక పక్క ముఖ్యమంత్రి చందరాబు, మరోపక్క డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఇంకోపక్క మంత్రి లోకేష్ కూడా ప్రజల కోసమే అనుక్షణం ఆలోచిస్తూ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు మజ్జి రాంబాబు, మాలే విజయలక్ష్మి, చింతా జోగినాయుడు, పోలాకి పరమేష్, సనపతి సత్తిబాబు, కిలపర్తి నాగభూషణం, దాస్యం ప్రసాద్, బోను ఈశ్వరి, ఆడారి లక్ష్మీ నారాయణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ ను కలిసిన ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఇటీవల కార్మిక,మైనింగ్ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని,దళిత చైతన్య సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ శుక్రవారం కలిశారు.దళిత నేతకు మంత్రి పదవి రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వివేక్ వెంకటస్వామికి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు చెప్పారు. దళితులంతా ఐక్యంగా ఉండాలని ప్రజల సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ముప్పిడికి మంత్రి వివేక్ చెప్పారు.మంత్రిని కలిసి వారిలో బట్టు నవీన్ కుమార్,రమేష్ లు ఉన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలను సద్వినియోగం చేసుకోండి



మంథని( ప్రశ్న న్యూస్) ప్రభుత్వ విద్యా సంస్థలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బాలికల పాఠశాల ప్రధానోపాధ్యయురాలు సుమలత అన్నారు. శుక్రవారం అదే పాఠశాలలో పని చేస్తున్న దొంతుల కుమార్ అనే ఉపాధ్యాయుడు వాళ్ళ కుమార్తె మనస్విని 8 వ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ విద్యార్థులకు కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయన్నారు. ఉచిత విద్యతో పాటు మధ్యాహ్న భోజనం.. పాఠ్య పుస్తకాలను అందిస్తామన్నారు. ప్రైవేట్ సంస్థల్లో వేలాది రూపాయలు వృధా చేసుకునే బదులు స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోచం, మధుకర్, శ్రీనివాస్, పీ డి కోమురోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా పౌరసరఫరాల అధికారిగా నిత్యానంద



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా పౌరసరఫరాల అధికారిగా నిత్యానంద శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు. ఇప్పటి వరకు మెదక్ జిల్లా సివిల్ సప్లయి అధికారిగా పని చేసిన సురేష్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీ కాగా.ఆయన స్థానంలో జగిత్యాల జిల్లా నుంచి నిత్యానంద మెదక్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నిత్యానంద మాట్లాడుతూ. జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు సలహాలు, సూచనలు పాటిస్తూ పౌరసరఫరాల శాఖ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట సివిల్ సప్లయి డీఎమ్ జగదీశ్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నేత చల్మెడ మృతుని కుటుంబానికి పరామర్శ..! సానుభూతి వ్యక్తం..!!



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలం,అనుపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చిట్ల సతీష్ తండ్రి చిట్ల నారాయణ ఇటీవల క్యాన్సర్ వ్యాధితో మృతి చెందారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు శుక్రవారం పరామర్శించి, మృతుని చిత్రపటానికి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఆయనతో పాటు సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మ్యాకల రవి, సీనియర్ నాయకులు వెంకటరమణరావు,మెరుగు శ్రీనివాస్ గౌడ్,నర్సింహారెడ్డి, వేణుగోపాల్,రవితేజ, శ్రీనివాస్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ బాస్ కు విచారణ పరీక్ష

# నేతలు రోడ్డు పై నిరీక్షణ

### కెసిఆర్ తో పాటు తొమ్మిది మందికె అనుమతి





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) భారతీయ రాష్ట్రీయ సమితి పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిన్న బిఆర్కే భవనంలో జస్టిస్ పీసీ.గోష్ కమీషన్ విచారణకు హాజరు అయ్యారు.నిన్న ఉదయం ఎర్రవల్లి ఫాం హౌస్ నుంచి బయలు దేరి బీఆర్కే భవనకు చేరుకున్నారు గులాబి బాస్. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బయలు దేరారు.అయితే బందోబస్తులో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను బీఆర్కే భవనకు ఐదు కిలోమీటర్ల దూరంలోనే బారీగేంట్లతో బందోబస్తు నిర్వహించిన పోలీసులు.ఇక అసలు విషయానికి వస్తే మాజీ సిఎం కేసిఆర్ తో పాటు బీఆర్కే భవనంలోకి కేవలం ఆయనతోపాటు తొమ్మిది మందికి మాత్రమే అనుమతి ఇచ్చిన కమీషన్.మాజీ సిఎం కేసిఆర్ తో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు ఉంటే,ఆదర్శ నగర్లో ఉన్న ఎమ్మెల్యే కౌటర్సులో మాజీ మంత్రి కేటిఆర్ నేతలకు మానిటరింగ్ చేశారు.ఇదిలా పక్కకు పెడుతే కూకట్పల్లి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు బీఆర్కే భవనానికి బయలు దేరారు.ముఖ్యంగా నియోజకవర్గంలో ఉన్న అన్ని డివిజన్ల నేతలతో కలిసి ప్రయాణం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు.అలాగే ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో ఉన్న బిఆర్ఎస్ మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.వీరితో పాటు స్థానిక డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ నేతృత్వంలో సీనియర్ నేతలు మేము సైతం అంటూ పరుగులు పెట్టారు. మధ్య మధ్యలో జై తెలంగాణ జై కేసిఆర్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం,కాలేశ్వరం ప్రాజెక్ట పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ఆరోపణలకు సమాధానం ఇచ్చేందుకు బుధవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్కే భవన్ వద్ద విచారణకు పులిలా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయనకు సంఘీభావం తెలిపేందుకు కూకట్పల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ నియోజకవర్గ కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళ నాయకులు, పెద్ద ఎత్తున బయలుదేరి వచ్చాం అన్నారు.అలిగే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు నేడు సుభిక్షంగా పంటలు పండిస్తున్నారంటే అది కాలేశ్వరం ప్రాజెక్టు పుణ్యమే,ప్రజలకు ఉపయోగపడే పని చేయడం ఏమైనా తప్పా అంటూ ఆయన నిలదీశారు.ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని క్షమించరు.నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న నినాదంతో కేసీఆర్ తెలంగాణను అన్నపూర్ణగా మార్చారన్న విషయాన్ని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు దీటుగా సమాధానం మాజీ సిఎం కేసిఆర్ ఇస్తారని ఎవ్వరికి ఎటువంటి సందేహం లేదని అన్నారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పాలనతో ప్రజలు విసిగిపోతున్నారు.ప్రాణాలకు తెగించి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్లలోనే అగ్రగామి రాష్ట్రంగా అన్ని విభాగాల్లోనూ జాతీయస్థాయిలో పురస్కారాలు తెచ్చే విధంగా కేసీఆర్ తీర్చిదిద్దితే.ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఆ వైభవాన్ని అంతా పాతాళానికి తొక్కేసింది అన్నారు.అదిగాక ఇలా అసత్య ఆరోపణలు చేస్తూ కేసిఆర్ ను ఇబ్బందులకు గురి చేయడం సరైన విధానం కాదన్నారు.త్వరలోనే దీనికి తెలంగాణ ప్రజలు రాబోయే రోజుల్లో గట్టి బుద్ధి చెబుతారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్,ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్,జూపల్లి సత్యనారాయణ,పగుడాల శిరీష బాబురావు,సబియాగౌసుద్దిన్,మహేశ్వరి శ్రీహరి మందడి శ్రీనివాసరావు,మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్,పగుడాలబాబురావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండా మోసినోళ్లు పదవులకు అర్హులు కారా...

- **దుద్దిళ్ల శ్రీను ఏనాడైన ప్రజల కోసం పోరాటం చేసిండా**
- **దుద్దిళ్ల కుటుంబానికి పదవులు వస్తే సంబరాలా**
- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను గుర్తించదు**
- **బానిసలుగా ఎన్నాళ్లుంటరో ఆలోచన చేయాలే**
- **17నెలలైనా మార్కెట్ కమిటీ నియమించని మంథని ఎమ్మెల్యే**
- **మేం పదవిలో ఉంటే మా సమాజానికి పదవులు ఇచ్చాం**
- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గంలో తరతరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన నాయకులు పదవులకు అర్హులు కాదా అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంతోమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ కోసం తమ జీవితాలను అంకితం చేశారని ఆయన గుర్తు చేశారు. ఆనాడు శ్రీపాదరావు నుంచి మొదలుకుని ఈనాటి వరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీతో పాటు అగ్రవర్ణాల్లోని నాయకులు పార్టీ కోసం పని చేశారన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీలోని ఏ సామాజిక వర్గ నాయకుడికి సరైన పదవి, గౌరవం ఇవ్వలేదన్నారు. గతంలో పీసీసీ సభ్యుడిగా శ్రీధర్‌బాబుతో పాటు మాజీ ఎంపీపీ బొల్లంకొండ కిష్టయ్యను నియమించారని, కానీ ఆయన ఇప్పటి వరకు ఈ సమాజానికి ఎవరో తెలియని దుస్థితి ఇక్కడ నెలకొందన్నారు. పీసీసీ మెంబర్ అయినా ఆయన ఫోటో ఏనాడు పెట్టలేదని, సరైన గౌరవం ఇవ్వలేదన్నారు. కానీ దుద్దిళ్ల కుటుంబంలో ఎవరికి పదవులు వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారని, ఆనాడు శ్రీపాదరావు నుంచి మొదలు ఈనాడు దుద్దిళ్ల శ్రీనుబాబు వరకు అదే దోరణిలో పార్టీ నాయకులు ఉన్నారని అన్నారు. దుద్దిళ్ల శ్రీను ఏనాడైనా ప్రజల కోసం పోరాటం చేసిండా, కనీసం ధర్నాలు రాస్తారోకోలో పాల్గొన్నడా అని ప్రశ్నించారు. ఎలాంటి ప్రజా సేవ చేయని దుద్దిళ్ల శ్రీనుకు పీసీసీ జనరల్ సెక్రటరీగా నియమించిన కాంగ్రెస్ పార్టీ ఆ పార్టీలో సీనియర్ నాయకులను గుర్తించలేదన్నారు. ఒక మేధావి చెప్పినట్లుగా కాంగ్రెస్ పార్టీలో 80ఏండ్ల వ్యక్తి నుంచి 20ఏండ్ల వ్యక్తి వరకు చూస్తే అర్థం అవుతుందన్నారు. బానిసలుగా ఉండే వాళ్లకు అవమానం, గౌరవం అంటే తెలియదని, అవి ఎక్కడ దొరుకుతాయనే దుస్థితి ఈ నియోజకవర్గంలో ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో వాళ్లకు పదవులు అవసరం ఉండి బొడ్డు మల్లయ్య అనే నాయకుడికి రాష్ట్ర కమిటీలో ఓ పదవి ఇచ్చారని, మళ్లీ అధికారంలోకి వచ్చాక కనీసం ఆయన ఊసే ఎత్తలేదన్నారు. 17నెలల తర్వాత అంగులోతు సుగుణను గుర్తించి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా నియమించారని ఆయన అన్నారు. ఈ పదవులు కేవలం జెండాలు మోయడం దుద్దిళ్ల కుటుంబానికి సేవ చేయడం తప్ప మరోదానికి ఉపయోగం ఉండదన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు గడుస్తున్నా ఇంకా మంథని నియోజకవర్గంలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయలేదని, పక్కనే ఉన్న పెద్దపల్లి, రామగుండం, భూపాలపల్లిలాంటి నియోజకవర్గాల్లో మార్కెట్ కమిటీలు, దేవస్థాన కమిటీలు నియామకం అయ్యాయని, కానీ మంథనిలోమాత్రం మార్కెట్ కమిటిని మంథని ఎమ్మెల్యే ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఆనాడు తాము పదవిలో ఉంటే తమ వెంట ఉండే వాళ్లంతా పదవుల్లో ఉండాలనే కోరుకున్నామని, ప్రతి ఒక్కరికి అందిన అవకాశాలు కల్పించామన్నారు. ముత్తారం మండలంలో ఒక్క ఎంపీటీసీ గెలిస్తే అక్కడ ఎంపీపీని చేశామన్నారు. అలాగే రామగిరి, కమాన్‌పూర్‌లో సైతం తమ పార్టీ వారికే అవకాశాలు కల్పించామని ఆయన గుర్తు చేశారు. ఎక్కడ ఎవరిని అవమానించలేదని, అందలం ఎక్కించామని ఆయన తెలిపారు. ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన మోస్తూ తమ జీవితాలను అర్పించే వాళ్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పదవికి అర్హులు ఎంతో మంది ఉన్నారని, మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి మల్లయ్య, మహాదేవ్‌పూర్‌లో వామన్‌రావు, రామగిరికి చెందిన వనం రాంచందర్‌రావు, కమాన్‌పూర్‌లో కోలేటి నాగభూషణం, కోలేటి మారుతి, కాటారంలో నవీన్‌రావు, దామోరకుంట నుంచి శంకర్‌గౌడ్, మహదేవ్‌పూర్ లోకాంగ్రెస్ పార్టీకి తన జీవితన్నే అంకితం చేసిన కోట రాజబాపు, మంథనిలో అజీంఖాన్, నూకల బానయ్య, వల్లెంకుంటలో కొండ రాజమ్మలాంటి వాళ్లు ఎంతో మంది ఉన్నారని ఆయన వివరించారు. మంథనిలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు గుర్తింపు ఇవ్వరని, పదవుల్లో మాత్రం దుద్దిళ్ల కుటుంబసభ్యులే ఉండాలన్నదే ఇక్కడ జరుగుతుందన్నారు. దుద్దిల్ల శ్రీను తర్వాత మంత్రి కుమారుడిని తీసుకువస్తారని ఆయన అన్నారు. ఇక అన్న తమ్ముడు కొడుకులకే పదవులు ఉంటాయని, పార్టీ శ్రేణులు మాత్రం జెండాలు మోయడం, ఆ కుటుంబానికి సేవ చేయడమేనని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీలతో పాటు అగ్రవర్ణాల నాయకులు సైతం ఆలోచన చేయాలని, అభివృద్ధిలో సేవలో ఎక్కడ ఉన్నామని ఆలోచించాలన్నారు.

## ఖబర్దార్ పుట్ట మధు నోరు అదుపులో పెట్టుకో.

# పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్



మంథని ( ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, శశిభూషణ్ కాచే, నూకల బానయ్య ,మాజీ యూత్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, మాజీ ఎంపిటిసి మారగొని శంకర్ గౌడ్, శ్రీపతి బానయ్య, అజీమ్ ఖాన్, నర్సింగరావు వారు మాట్లాడుతూ నిన్నటి రోజున పెద్దపల్లి మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చేసినటువంటి ఆరోపణలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు ప్రియతమ నాయకులు శ్రీధర్ బాబు . మంథని నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తా ఉంటే చూసి ఓర్వలేక ఆయన ఆరోపణలు చేస్తా ఉన్నారని శ్రీను బాబు శ్రీధర్ బాబుకి చేదోడు వాదోడుగా ఉంటూ ఈ ప్రాంత ప్రజల కష్టాలను తీరుస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఒక్క ఫోన్ తోటే ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ కార్యకర్తల్ని ఉత్సాహపరుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా ఉంటే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి వారికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా వారికి అవకాశం ఇచ్చినారు ఇది మా పార్టీ అంతర్గత వ్యవహారం దానిపైన కూడా నువ్వు రాజకీయం చేయడం సిగ్గుచేటని ఈ సందర్భంగా వారు తెలిపారు ఆయన వారి సతీమణి పుట్ట శైలజ మంథని సర్పంచ్ గా ఆయన మంథని ఎమ్మెల్యేగా మరియు శైలజ మున్సిపల్ చైర్మన్ గా పుట్ట మధు జడ్పీ చైర్మన్గా ఉండడం జరిగింది ఆనాడు మంథని సర్పంచ్ గా మున్సిపల్ చైర్మన్గా ఇతర ఎస్సీ ఎస్టీ బీసీకి ఎందుకు పదవులు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు ఆనాడు కాలేశ్వరం ముక్తేశ్వర దేవాలయ చైర్మన్గా ఓసి సామాజిక వర్గానికి చెందిన వారికి ఇవ్వడం జరిగింది స్థానికేతరుడు కేసీఆర్ గారి చుట్టానికి కాలేశ్వరం ముక్తేశ్వర దేవస్తాన చైర్మన్ ఇస్తే ఆనాడు నువ్వెందుకు ప్రశ్నించలేదు ఇక్కడ ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీలకు ఎందుకు కాలేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం చైర్మన్ పదవి ఇప్పించలేదని వారు నిలదీశారు ఎంతోమంది ఎస్సీ, ఎస్టీ బీసీలను అణగదొక్కి వారిపై దాడులు చేసి నువ్వు ఈరోజు ఈ స్థాయికి వచ్చావు నువ్వు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది శ్రీధర్ బాబు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్ని వర్గాల ప్రజలకు నాయకులకు సముచిత స్థానం కల్పిస్తున్నారని వారు తెలిపారు ఇది పూర్తిగా మా పార్టీ వ్యవహారం ముందు నీ పార్టీ కార్యకర్తలు నీ నాయకత్వం నచ్చక శ్రీధర్ బాబు గారి నాయకత్వంలో పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతా ఉన్నారు ముందు నీ పార్టీ వ్యవహారాలు చక్కదిద్దుకోవాలని హితవు పలికారు ఇంకొకసారి శ్రీధర్ బాబు శ్రీను బాబు గారి గురించి మాట్లాడితే మా కాంగ్రెస్ నాయకులు ఎవరు ఊరుకోమని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలు శివ, మండల యూత్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కూడుదుల వెంకన్న, మాజీ కౌన్సిలర్లు శ్రీపతి బానయ్య, వీకే రవి, నూకల బానయ్య, కూర లింగయ్య, కాంగ్రెస్ నాయకులు పేరవేన లింగయ్య, రామ్ రాజశేఖర్, చంద్రు రాయమల్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ అపార్ట్మెంట్ పై చర్యలు ఉండవా.?

- ఇంచార్జ్ ఏసిపి బాల శ్రీనివాస్ విధులు మరిచరా.?
- చైన్ మెన్ వసూళ్లు దందా ప్రారంభించారా.?
- సికింద్రాబాద్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలదే పై చేయి
- ఎన్ని ఫిర్యాదులు చేసిన స్పందించని ఉన్నత అధికారులు
- జిహెచ్ఎంసిని నష్టాలపాలు చేస్తున్న కమిషనర్ మౌనం
- అందరి అధికారుల సహకారంతోనే గ్రేటర్ లో అక్రమ నిర్మాణాలు
- ఎన్ని ఫిర్యాదులు చేసిన వేస్ట్ లంచాలు ఇచ్చిన వాళ్ళకె ఇక్కడ ప్రాధాన్యత

**సీతాఫలామండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ నియోజకవర్గం లోని సీతాఫలమండి డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతోంది. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు దర్శనమివ్వడంతో ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. అసలు సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులు డ్యూటీ చేస్తున్నారా.? అవినీతికి పాల్పడుతున్నారా.? అన్నదానిపై అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు స్థానికులు. ఇన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయంటే అధికారులు సిబ్బంది డ్యూటీ నీ పక్కనే పెట్టి అక్రమ నిర్మాణాలను చేయించడమే డ్యూటీగా చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. పూర్తిస్థాయి ఎసిపి లేకపోవడంతో ఇంచార్జ్ ఏసిపి గా బాల శ్రీనివాస్ విధులు నిర్వహిస్తూ అసలు సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై స్పందించడం మానివేశారని ఇదే అదనుగా అక్రమ నిర్మాణదారులు భారీగా అక్రమ నిర్మాణాలు చేసుకుంటూ చైన్ మెన్ లకు భారీ నజరానా ఇస్తూ అవినీతి లక్ష్యంగా సిబ్బంది అధికారులు జిహెచ్ఎంసి ఆదాయానికి గండికోదుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. శ్రీనివాస్ నగర్ కాలనీలో పక్కింటి నెంబర్ 11%-3-% 384/2/23 శ్రీ హర్ష హై స్కూల్ ఎదురు వీధిలో భారీ అక్రమ అపార్ట్మెంట్ నిర్మాణం జరుగుతుంటే ఇప్పటివరకు నోటీసులు జారీచేసి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక అధికారులకు భారీగా మామూళ్ళు అందాయని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా డిప్యూటీ కమిషనర్ సుభాష్ రావు, జోనల్ కమిషనర్ రవి కిరణ్ ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





## చైన్ మెన్ ల సహకారంతోనే

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో చైన్ మెన్ లు దశాబ్దాలుగా పాతుకుపోవడంతో వాళ్లు చెప్పిందే వేదం అన్నట్లుగా మారింది ఇక్కడ పరిస్థితి. బిల్డర్లకు పూర్తిగా సహకరిస్తూ కోర్టు స్టేలు ఇప్పిస్తూ అక్రమ నిర్మాణాలను పెంచి పోషిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారని శ్రీనివాస నగర్ కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల వెనుక చైన్ మెన్ హస్తము ఉందని స్థానికులు మండిపడుతున్నారు. చైన్ మెన్ ల అవినీతి అక్రమాలపై జోనల్ కమిషనర్ రవికిరణ్ సీరియస్ గా స్పందించకపోవడంతో వాళ్లు ఆడిందె ఆటగా పాడిందె పాటగా అక్రమ నిర్మాణాల జోరు సాగుతోంది. చైన్ మెన్ లు భారీగా అవినీతికి పాల్పడడం వలనే అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని ఇన్చార్జి ఏసిపి బాల శ్రీనివాస్ పట్టించుకోరు, సెక్షన్ ఆఫీసర్ సెలవు పై ఉన్నారు ఇక చైన్ మెన్ లు ఏది చెబితే అదే అన్నట్లుగా మారింది సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం పరిస్థితి. ఇప్పటికైన జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్న అధికారులపై చైన్ మెన్ లపై చర్యలు తీసుకోవాలని పూర్తిస్థాయి ఏసీపీని కేటాయించాలని సికింద్రాబాద్ సర్కిల్ ప్రజలు కోరుతున్నారు.

# అధికారుల చేత వాటం అవినీతిదే రాజ్యం

- శేర్లింగంపల్లి సర్కిల్లో అక్రమ నిర్మాణాల జోరు
- ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న స్పందన కరువు
- జోనల్ కమిషనర్ స్పందించేనా అక్రమ నిర్మాణాల కూల్చివేతలు జరిగే నా.?

**శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసి పరిధిలోని టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి దందాకు అంతం లేకుండా పోయింది. అక్రమ నిర్మాణాలకు అడ్డాగా శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ విభాగం మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల బాధ్యతారాహిత్యం అక్రమార్కులకు అండదండలు అందించడంతో అక్రమ ఆదాయం సంపాదనధ్యయంగా అధికారుల తీరు మారిందని స్థానికులు మండిపడుతున్నారు. అధికారయంత్రాంగం చైన్మెన్, న్యాక్ ఇంజినీర్ల, సెక్షన్ ఆఫీసర్, ఏసిపి, డిసి చేతివాటం తో ప్లానింగ్ విభాగాల్లో అవినీతి అధికారులు అడ్డగోలుగా ఆకాశమే హద్దుగా బహుళ అంతస్తుల భవనాలు యదేచ్ఛగా నిర్మిస్తున్న అవినీతి అధికారులు చర్యలు తీసుకోరా అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శేర్లింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతిని చూడలేకపోతున్నామంటూ ఏసీబీ దయ తలచి ఇలాంటి అవినీతి అధికారుల పై వెంటనే దాడులు చేసి అక్రమంగా సంపాదించిన కోట్ల ఆస్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నారు. శేరిలింగంపల్లి పరిధిలో ప్రభుత్వాలు మారినా.. అధికారులు మారినా అక్రమ నిర్మాణాలకు మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. ఓ వైపు ప్రభుత్వం అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరిస్తూ హైడ్రా లాంటి ప్రత్యేక వ్యవస్థలను ప్రవేశపెట్టి భారీ భవనాలను సైతం కూల్చివేస్తుంటే మరోవైపు శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో అంతే వేగంగా అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. శేరిలింగంపల్లి సర్కిల్ లో అధికారులు అక్రమ నిర్మాణాలను పట్టించుకోకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. అధికారుల నిర్లక్ష్యం, అండతో అక్రమ నిర్మాణదారులు చెలరేగిపోతున్నారు. ఫలితంగా అనుమతులు లేకుండానే పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ప్రముఖంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్జీవో కాలనీ ఫేజ్-2లోని ప్లాట్ నెం. 394తో పాటు ఇతర కొన్ని ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ నిబంధనలను తుంగలో తొక్కుతూ నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానికుల అభ్యర్థనలపై అధికార యంత్రాంగం స్పందించకపోవడంతో 'డోంట్ కేర్' ధోరణిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతుల కోసం దరఖాస్తు చేసిన వారు వేర్వేరు కారణాలు చూపుతూ నిర్మాణాలు చేబడుతున్నారనే ఆరోపణలున్నాయి. అక్రమ నిర్మాణాలను చూసి కొందరు భయాందోళనకు గురవుతున్న యజమానుల నుంచి అధికారులు ముడుపులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చైన్మెన్ నుంచి న్యాక్ ఇంజినీర్లు, టీపీఎస్లు, ప్లానింగ్ విభాగాల్లోని కొందరు అధికారులు అక్రమ ఆదాయ ఆశతో ఇటువంటి నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితులపై జోనల్ కమిషనర్ స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుంటే, భవిష్యత్తులో శేరిలింగంపల్లి ప్రాంతం శాసనబద్ధత కోల్పోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.



# ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన కేటీఆర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం పరామర్శించారు. పల్లా రాజేశ్వర్ తో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. శస్త్ర చికిత్స అనంతరం బాగానే కోలుకుంటున్నట్లు పల్లా రాజేశ్వర్ తెలిపారు. పల్లా రాజేశ్వర్ వేగంగా కోలుకుని, త్వరలోనే తిరిగి ప్రజాక్షేత్రంలో యథావిధిగా కార్యక్రమాల్లో పాల్గొనాలని కేటీర్ ఆకాంక్షించారు. కేటీఆర్ వెంట మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు



## పారామిలిటరీ బలగాల్లో
# అత్యుత్తం సీఆర్పీఎఫ్

- సీఆర్పీఎఫ్ బలగాల త్యాగాలు సేవలను మరువలేం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- ఉగ్రవాద మావోయిస్టుల నిర్మూలనలో సీఆర్పీఎఫ్ పాత్ర కీలకం
- అత్యాధునిక ఆయుధాలను అందిస్తాం.
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.
- జంషేడ్ పూర్ లో సీఆర్పీఎఫ్ నూతన భవనాలను ప్రారంభించిన బండి సంజయ్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జమ్మూ కాశ్మీర్ సహా దేశంలోని ఉగ్రవాదం, వేర్పాటువాదం ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్రవాదంతోపాటు మావోయిస్టుల ఏరివేతలో సీఆర్పీఎఫ్ బలగాలు చూపుతున్న తెగువ అద్భుతమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశంలోని అంతర్గత శాంతి భద్రతలను పరిరక్షించడంలో సీఆర్పీఎఫ్ ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. దేశ అంతర్గత భద్రత విషయంలో సీఆర్పీఎఫ్ బలగాల త్యాగాలను వెలకట్టలేనివని అభివర్ణించారు. రాంచిలోని బిర్సాముండా విమానాశ్రయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ అక్కడి నుండి బిఎస్ఎఫ్, హెలికాప్టర్ ఎం ఐ 17, లో జంషేడ్ పూర్ వెళ్లారు. విప్లవ వీరుడు బిర్సా ముండా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుండి సీఆర్పీఎఫ్ కేంద్రానికి వెళ్లిన బండి సంజయ్ నూతనంగా నిర్మించిన పలు సీఆర్పీఎఫ్ భవనాలను ప్రారంభించారు. అందులో 480 టైప్-2 మరియు 24 టైప్-3 కుటుంబ నివాస గృహాలు, 20 పడకల ఆసుపత్రి, స్టోర్ బిల్డింగ్, ట్రేడ్స్మెన్ షాప్, 180 మందికి గల మెన్ బ్యారక్ లు ఉన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎంపీ విద్యుత్ బరణ్ మహతో అదనపు డీజీ అమిత్ కుమార్, ఐపీఎస్ అధికారులు శాలినీ, సాకేత్ కుమార్ తోపాటు పలువురు పోలీసు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో దుర్మరణం పాలైనవారికి సంతాపం తెలుపుతూ 2 నిమిషాలు మౌనం పాటించారు.సిఆర్.పీ.ఎఫ్. జవాన్లు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ దేశ భద్రత కోసం, ప్రత్యేకించి తీవ్రమైన దుర్భర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ మాతృభూమికి అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి. వారి సేవలను దృష్టిలో ఉంచుకుని జవాన్లకు, అధికారులకు వారి కుటుంబాలతో నివసించేందుకు వీలుగా గృహ నిర్మాణాల్ని నిర్మిస్తున్నాం. ఈ గ్రుహ నిర్మాణాల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. అందులో భాగంగానే జంషేడ్ పూర్ లోని సీఆర్పీఎఫ్ గ్రూప్ కేంద్రంలో 165 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన 480 టైప్-2, 24 టైప్-3 కుటుంబ ఆవాసాలతోపాటు భండార్ భవనం, ట్రేడ్స్మెన్ షాప్, 20 బెడ్ల ఆసుపత్రి, అధికారుల మెస్, 180 మందికి సరిపడా మెయిన్ బ్యారక్ లను నిర్మించడంతోపాటు నా చేతుల ద్వారా వాటిని ప్రారంభించడాన్ని గర్వంగా భావిస్తున్నాను. విధుల్లో ఉన్న సీఆర్పీఎఫ్ జవాన్లు, అధికారులు తమ కుటుంబాలను సురక్షిత వాతావరణంలో ఉంచి, పిల్లలకు మంచి విద్య అందించడంలో వీలు కల్పించి, ఎటువంటి ఆందోళన లేకుండా దేశ సేవలో మునిగిపోవడానికి ఈ రెసిడెన్షియల్ క్వార్టర్స్ ఎంతగానో ఉపయోగపడతాయి.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- యువ విద్యార్థి ఆత్మీయ సమ్మేళనం లో
మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట(ప్రశ్న న్యూస్):** వచ్చే మూడేళ్ళలో అధికారంలోకి వచ్చేది మళ్ళి మన బీఆర్ఎస్ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ఏ ఒక్క పథకం కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. రైతులను, ఉద్యోగులను, విద్యార్థులను, వృద్ధులను, యువతను అన్ని వర్గాల ప్రజలను మోసం చేశాడన్నారు. ప్రజలకు పాలు ఏందో నీళ్లు ఏందో అర్థం అయ్యిందని వాళ్లే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సిద్దిపేట లో శుక్రవారం జరిగిన యువ విద్యార్థి ఆత్మీయ సమ్మేళనం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ మీరు నేను ఒక కుటుంబం మీరంతా నా ఆత్మీయ తమ్ముళ్లని గులాబీ జెండా కోసం మి పటిమ పట్టుదలను నా గుండెల్లో పెట్టుకుంటా అని అన్నారు. సిద్ధిపేటలో పుట్టిన గులాబీ జెండా రజతోత్సవం జరుపుకుందని రజతోత్సవానికి ప్రత్యేకంగా నిలువడానికి సిద్దిపేట నుండి వరంగల్ వరకు పాదయాత్రగా వచ్చిన మీ అందరికి పేరు పేరున ధన్యవాదాలు అని అన్నారు. ఇంత సుదీర్ఘ పాదయాత్రను ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి విజయవంతం చేసిన మీకు ఎం చేసిన తక్కువే అని అన్నారు. యువత వ్యసనాలకు బానిస అవ్వొద్దని తల్లిదండ్రులకు అండగా నిలవాలని కోరారు. ప్రతి ఒక్కరు లైఫ్ లో సెటిల్ అయ్యి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని అకాక్షించారు. ప్రతి మనిషి జీవితానికి దశ దిశను నిర్ధారించే వయస్సు 25-50 ఏళ్ల మధ్య కాలం. ఈ సమయంలో ఎంత సమయం కష్టపడ్డావ్ అనేది బేరీజు వేసుకొని ప్రతి నిమిషం కష్టపడాలని సూచించారు. ఆన్లైన్ గేమ్స్ తో యువత జీవితాలు నాశనం చేసుకుంటుందని యువత ఈ బెట్టింగ్ భూతానికి దూరంగా ఉండాలన్నారు. పని చిన్నదా పెద్దదా అనేది ముఖ్యం కాదు.. ఎదో ఒక పని చేసి ముందు స్థిరపడాలన్నారు. సమయం చాలా విలువైనది. ఏ వయస్సులో చెయ్యాల్సింది ఆ వయసులోనే చెయ్యాలని పోయిన సమయం తిరిగి రాదన్నారు. ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ముందుకు సాగాలన్నారు. మీలో ప్రతి ఒక్కరు ఒక్కో నాయకుడు కావాలని అందుకు నా వంతుగా ఎం చెయ్యాలో అది చేస్తానని అన్నారు. మద్యం, డ్రగ్స్ వ్యసనాలకు తావివ్వొద్దని నా టీం లో అటువంటి వ్యసనపరులకు స్థానం లేదన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588